తెలుగులో వెలువడుతున్న
ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

ఆగష్టు-2020 ₹20/-



సెంటర్ అట్రాక్షన్
కకాకాకోకకాక

జుట్టు- క్యాప్షన్‌లెస్
కార్టూన్ పోటీ ఫలితాలు

బాచి అవార్డు-2020
కార్టూన్ పోటీ ఫలితాలు

సోమయాజుల శివరామయ్య హైమవతి స్మారక
కార్టూన్ పోటీ ఫలితాలు

తెలుగు తల్లి-కెనడా వారు నిర్వహించిన
కార్టూన్ పోటీ ఫలితాలు

ప్రముఖ హాస్య రచయిత
కంద్లకుంట శరత్ చంద్ర గారితో
ముఖాముఖి

మినీ హాస్య కథల పోటీ

# మినీ హాస్య కథల పోటీ

**శ్రీ దండెంరాజు ఫౌండేషన్, బెంగళూరు**

**స్థాపక నిర్వాహకులు శ్రీ డి.ఎన్. వి. రామశర్మగారి సౌజన్యంతో**

**హాస్యానందం నిర్వహిస్తున్న**

## ఈ మినీ హాస్యకథల పోటీకి అందరికీ ఆహ్వానం!

| | |
|---|---|
| మొదటి బహుమతి | రూ.3,000 + సర్టిఫికేట్ |
| రెండవ బహుమతి | రూ.2,000 + సర్టిఫికేట్ |
| మూడవ బహుమతి | రూ.1,000 + సర్టిఫికేట్ |
| ప్రత్యేక బహుమతులు(12) | రూ. 500 + సర్టిఫికేట్ |

నిబంధనలు:

- డి.టి.పి. చేసి పంపేవారు A4 పేజీ దాటరాదు.
- వ్రాతప్రతి రెండు A4 పేజీలు దాటరాదు.
- సున్నితమైన హాస్యంతో పాటు ఏదైనా సామాజిక అంశం ఉంటే బాగుంటుంది. కొసమెరుపు హాస్యకథలకి ప్రాణం కాబట్టి ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది.
- కథ ఇంతకు ముందు ఎక్కడా ప్రచురించబడలేదనీ, ఏ పత్రిక పరిశీలనలో లేదనీ, కాపీ కాదనీ హామీ పత్రం ఇవ్వాలి.
- మీ కథల చివరి పేజీలోనే హామీ పత్రం, చిరునామా రాయాలి. విడిగా పంపకండి
- విజేతల వివరాలు అక్టోబర్ హాస్యానందంలో ప్రచురించబడతాయి.



మీ కథలు ఈ కింది మెయిల్‌కి పంపవలెను.

**hasyanandampoteelu@gmail.com**

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: **సెప్టెంబర్-10, 2020**

ఏమైనా సందేహాలుంటే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్- 9849630637



స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక


సంపాదకులు: రాము.పి

ఆగష్టు-2020

18 వ సంవత్సరం ✦ 194 వ సంచిక

*Publisher& Editor*- Ramu.P

*FullPillar*- Bnim

*Well Wishers:*

Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

*D.T.P*

P. Ramalakshmi, 9440304993

*Perpetuals*

A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat

సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

ముఖచిత్రం: మధుషాలిని



Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**



Hyderabad & Secunderabad Distributors:
**Charminar News Agencies,**
1-6-176/1, M.G.Road,
**Secunderabad**, Ph:8179627830
**Hyderabad.** Ph:8919181332


**ఓ చక్కటి చిరునవ్వే**
**ప్రతి ఇంటా అందమైన ఉషోదయం!**

## హాయ్...సానందంగా...

హాస్యానందం అభిమానులకు...
ఆప్తులకు... సన్నిహితులకు
వినాయక చవితి శుభాకాంక్షలు



విఘ్నాలే తొలగాలని...
విజయాలే కలగాలని...
నవ్వుల నాయకుని మ్రోల...
విన్నవించుకుందాం....
హాస్యానందంగా ఉందాం!!!

-రాము.పి

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

*Smile in every page Satisfaction in every smile*

# ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...


## కథలు

| | | |
|---|---|---|
| కామేశం... క్రికెపాయింటూ! | -సూరంపూడి విశ్వం | -18 |
| వాహిక | -మేడా మస్తాన్ రెడ్డి | -28 |
| చచ్చింది గొర్రె | -గంగాధర్ వడ్లమన్నాటి | -43 |

## సీరియల్స్

| | | |
|---|---|---|
| సుందరి-సుబ్బారావు | -మల్లాది వెంకటకృష్ణమూర్తి | -12 |
| ఇందు చందు-నవ్వులవిందు | -కంఢ్లకుంట శరత్‌చంద్ర | -22 |
| దెయ్యాల కొంప | -కోలపల్లి ఈశ్వర్ | -46 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -38 |

## కార్టూన్ శీర్షికలు...

| | | | |
|---|---|---|---|
| సినీటూన్ | -4 | కింకారావం | -24 |
| రాజ'కీ'యం | -5 | చిత్రహాసం | -25 |
| నవ్వులబడి | -6 | ఆఫీస్ టూన్ | -30 |
| ప్రోత్సాహక బహుమతులు | -7 | సైలెంట్ స్టైల్ | -44 |
| శంకర్‌గారి రేఖాశీస్సులు | -8 | మిస్టర్ కాక్ | -45 |
| బుజ్జి హనుమా! | -11 | మన జనాలు | -48 |
| అదన్నమాట | -14 | ఈతరం కోడలు | -49 |
| టింకు | -15 | ఫ్యూచర్ పంచ్ | -49 |
| రాజాధిరాజరాజమార్తాండ | -20 | కిక్కిక్కిక్కికి... | -51 |
| లాఫింగ్‌పిల్ | -20 | ది బెస్ట్ కార్టూన్ | -52 |

కథలకు బొమ్మలు- దయాకర్, కృష్ణ, వెంకట్, చైతన్య,మాధవ్

## ఈ నెల ప్రత్యేకతలు

గొప్ప 'పెన్సిల్ పోర్ట్రైటర్' శంకర్ 9

కరోనా కాలంలో కాలక్షేపం కోసం కమెడియన్‌తో కామెడీ కబుర్లు 26

ప్రముఖ హాస్య రచయిత కండ్లకుంట శరత్ చంద్ర గారితో ముఖాముఖి 34

బాచి అవార్డు-2020 కార్టూన్ పోటీ ఫలితాలు 16

శ్రీ గన్నవరపు సరోజినీ సత్యనారాయణ మూర్తి గారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు 21

సోమయాజుల శివరామయ్య హైమవతి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు 32

జట్టు- క్యాప్షన్‌లెస్ కార్టూన్ పోటీ ఫలితాలు 39


## ఈ సంచికలో కార్టూనిస్టులు


- జయదేవ్
- ఉత్తమ్
- సుభాని
- సరసి
- లేపాక్షి
- బాచి
- బన్ను
- రామశర్మ
- రామ్‌శేషు
- గాంధి
- నాగిశెట్టి
- నాగ్రాజ్
- కృష్ణ
- సాయికృష్ణ
- హరగోపాల్
- కామేష్
- ఆదినారాయణరావు
- చక్రవర్తి
- శ్రీ
- దాస్
- పెండేల
- వినోద్
- వేణు
- కళాధర్
- అర్జున్
- కాశ్యప్
- నాథ్
- దొరశ్రీ
- శ్రీధర్
- జైదాస్
- శరత్‌బాబు
- జెన్నా
- శ్రీధర్
- విన్నకోట
- అంజని

ఇంకా... పోటీల్లో గెలుపొందిన కార్టూనిస్టులు


## సినీటూన్




BANNU



# రాజ'కీ'యం



-సుభాని













మన తెలుగు కార్టూనిస్టులు కరోనా మహమ్మారిపై సంధించిన కార్టూనాస్త్రాలతో

**కరోనా కార్టూన్లు** పుస్తకం విడుదలైంది.

నవ్విస్తూనే ఆలోచింపజేసే కార్టూన్లతో పాటు, జాగ్రత్తలు, పరిణామాలు మొదలైన అంశాలతో రూపుదిద్దుకున్న ఈ పుస్తకం అందరికీ నచ్చుతుంది. మరి మీకు ఈ పుస్తకం కావాలనుకుంటే

**150 రూపాయలు పంపించండి!**

(120 రూపాయల విలువ గల పుస్తకం
మీకు 100 రూపాయలకే + కొరియర్ చార్జీలు)

వివరాలకు ఈ ఫోన్ నెంబరుకు సంప్రదించండి!

బాచి-9 8 4 8 9 9 2 4 3 3




| | |
|---|---|
| కార్టూన్లు: | 310 |
| పేజీలు: | 160 |
| వెల: | రూ.120 |





✦ **శాంతికుమారి, విశాఖపట్టణం**

**జు**లై హాస్యానందంలో ప్రచురించిన కథలు చాలా బావున్నాయి. విభిన్నమైన ఇతివృత్తాలతో నవ్వులు కురిపించిన ఈ కథారచయితలకు అభినందనలు. అలాగే ఈ సంచికలో ప్రచురించిన కార్టూన్లు నవ్వించడంలో సఫలీకృతమయ్యాయి... అయితే బయట ఎలాగూ కరోనా గొడవలతో సతమతమవుతున్నాం... మళ్ళీ కథల్లో, కార్టూన్లలో కూడా దీన్నే తలచుకోవాలా అనిపించింది. దయచేసి ఆ గొడవ కాస్త పక్కనెట్టండి సార్!

✦ **బి.ఎస్.ఆనంద్, ముంబై**

**హా**స్యానందం ఈ మధ్యనే ఆన్‌లైన్లో చూసాను. చాలా బాగుంది. ఇన్ని కార్టూన్ శీర్షికలు ఉన్న తెలుగు పత్రిక ఇదొక్కటే అనిపించింది. ప్రముఖ కార్టూనిస్టులందరూ పాల్గొంటున్నారంటే పత్రిక మీద వాళ్ళ అభిమానం తెలుస్తూనే ఉంది. ఇంత మంచి పత్రిక ఇన్నాళ్ళు మిస్ అయినందుకు కించిత్ బాధపడ్డాను... పాత పత్రికలు అందుబాటులో ఉంటే పంపగలరా?

✦ **శ్రీకాంత్ రెడ్డి, నెల్లూరు**


**హా**స్యానందం జులై సంచిక బుక్‌స్టాల్‌లో చూసి ఆనందంతో గంతులేసానంటే నమ్మండి! అయితే గత రెండునెలల్నుండి కూడా పత్రిక వస్తోంది అన్న షాపతని మాట విని ఖంగు తిన్నాను. ఏ పత్రికలూ రావట్లేదు కదా అని బుక్‌స్టాల్ వైపేవెళ్ళలేదు (పోలీసులు వెళ్ళనివ్వలేదు). మూడు పత్రికలు పట్టుకుని హాస్యానందంగా ఇంటికి చేరాను.

✦ **రాచకొండ నీరజ, అనకాపల్లి**

**హా**స్యానందం జులై సంచిక ఆనందంగా అందుకున్నాం. పత్రిక చాలా బాగుంది. మీ కృషికి అభినందనలు. ముఖచిత్రం మీద జయదేవ్‌గారి కార్టూన్ చూశాక నిజమే అనిపించింది. గేటు ముందుకు వచ్చిన వాళ్ళను కూడా లోపలకు రమ్మని పిలిచే ధైర్యం లేకుండా బ్రతుకుతున్నాం. ఇక కాకి అరిస్తే చుట్టాలెవరు వస్తారో చెప్పండి... వచ్చినా లోపలకు రానిస్తామా? దగ్గితే చాలూ... వాళ్ళే పరుగెత్తుకుంటూ పారిపోరూ?! ఇక చివరి పేజీలో దొంగతనంగా టిక్కెట్లు కొన్నందువలన కోరికలు తీరతాయో లేదో అనే అనుమానం సమంజసంగా అనిపించింది. దొంగతనంగా దేవుని దగ్గరకు వెళ్ళకండర్రా-అని అరిచి చెప్పాలనిపించింది. తర్కారావుకథలు చందమామా భేతాళకథలను తలపింపచేస్తున్నాయి. మొత్తంగా హాస్యానందం మాకు ఆనందాన్ని పంచి, టెన్షన్ లేకుండా కాలం గడిపేలా చేసింది.

✦ **కళ్యాణి లక్కోజు, శ్రీకాకుళం**

**హా**స్యానందం జులై సంచిక చాలా బాగుంది. ముఖ్యంగా చివరి పేజీలో కార్టూనిస్ట్ కృష్ణ ప్రశ్నలకు గుండు సుదర్శనం జవాబులు నిజంగా పంచింగ్‌గా ఉన్నాయి. ఇక ఈసంచికలో ప్రచురించిన బుజ్జిహనుమ, తన తెలివితో నక్కని బురిడీ కొట్టించి 'గుడ్లు' కాపాడిన విధం ముచ్చట గొల్పింది. పత్రిక మొదటి పేజీ నుండి చివరి పేజీ వరకు కురిపించిన నవ్వులు మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఇంత మంచి పత్రిక నిర్వహిస్తున్న మీకు అభినందనలు.



# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు




కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం**

**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు**

అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత **-సాయికృష్ణ**


## ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ !

**ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు**

**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**

ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.



ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్-

**దొరశ్రీ**

కార్టూన్ 52 వ పేజీలో





కార్టూనిస్ట్ శ్రీ జె.ఎస్.ఆర్. **(జె. శ్రీరామచంద్రమూర్తి గారు)** వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం **కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**

హాస్యానందంకు ఈనెల వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి ఈ బహుమతి ఇవ్వబడుతుంది.

ఈనెల బహుమతి పొందిన కార్టూన్




## ప్రవర్ధమాన కార్టూనిస్ట్ పురస్కారం

ప్రతి నెలా హాస్యానందంకు వర్ధమాన కార్టూనిస్టుల నుంచి వచ్చిన ఒక కార్టూన్‌కు **116 రూపాయలు** ప్రోత్సాహక బహుమతి ఇవ్వబడుతుంది.

ఈ నెల ప్రవర్ధమాన కార్టూనిస్ట్ -వి.షణ్ముఖి

Happy Birthday

# Shankar గారి రేఖాశీస్సులు



శ్రీధర్–
ఆగష్టు,1




సువర్ణభార్గవి–
ఆగష్టు,1




కరీమ్–
ఆగష్టు,3



కన్నాజిరావు–
ఆగష్టు,3



టి.భాస్కర్–
ఆగష్టు,6




సుభాని–
ఆగష్టు,11




రాజు ఈపురి–
ఆగష్టు,11



గాలిశెట్టి–
ఆగష్టు,14




నాగేంద్ర–
ఆగష్టు,15



బండి రవీందర్–
ఆగష్టు,16



హరివెంకట్–
ఆగష్టు,22



చంద్ర–
ఆగష్టు,25



నాగిశెట్టి–
ఆగష్టు,29

**'ఆగష్టు'** లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ **జన్మదిన శుభాకాంక్షలు.** **–హాస్యానందం**

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)



# గొప్ప 'పెన్సిల్ పోర్ట్రైటర్' శంకర్



– సుధామ,
9849297958

చిత్రకళలో ఆయనది తనదైన మార్గం.

కంప్యూటర్ మౌస్ కదం తొక్కుతున్న కాలాన – చిన్నప్పుడెప్పుడో పలకా బలపం తరువాత, బడిలో రాసుకోడానికి వాడే మామూలు 'పెన్సిల్'నే చేతబట్టి, ప్రపంచ ప్రఖ్యాతుల నుండి పక్కకు వచ్చిన ఆత్మీయుని వరకూ తన గీతలతో ప్రాణప్రతిష్ఠ చేసి 'పెన్సిల్ పోర్ట్రైట్' ఆర్టిస్టుగా ఎందరి మన్ననలనో చూరగొన్న 'శంకర్'గారు– అదే శ్రీ సత్తిరాజు శంకర నారాయణ గారు ఇక లేరు అన్న వార్త... జూలై నెలలో పరీక్ష వేళ పెన్సిల్ ముల్లు విరిగి పోయినంత బడిపిల్లవాడి బాధనెగదోసింది అందరిలో.

ఆయన బాపు తమ్ముడు.... కానీ అన్నగారే కొంతకాలం తమ్ముడు 'శంకర్' పేరును తన బొమ్మలకు వాడుకున్నారు కదా మరి!

1963లో ఆంధ్ర సచిత్ర వారపత్రిక కార్టూన్ల పోటీ పెడితే – ఈ తమ్ముడు వేసిన కార్టూన్‌కే ఫస్ట్‌ప్రైజ్ వచ్చింది. (పిలక బ్రాహ్మడు కుక్కను తరుమబోతుంటే పిల్లి అడ్డం వచ్చిందని ఆగిపోయినట్లు వేసిన) ఆ కార్టూన్ అచ్చు వేసిన 'ఆంధ్రపత్రిక వాళ్ళు' వారం వారం వేయమని కోరగా, తమ్ముడు తనకంత సీన్ లేదని అన్నగారు ఔట్‌లైన్స్ వేసిస్తే నింపుతూ, పది పదిహేను వేసి, ఆ తర్వాత ఆకాశవాణి ఉద్యోగంలో చేరిపోవడంతో – అన్న బాపుయే తమ్ముడు 'శంకర్' పేరుతో ఆంధ్రపత్రికలో బొమ్మలు వేసారు కొంతకాలం!

ఉద్యోగరీత్యా మద్రాసు, తిరునల్వేలి, విజయవాడ, విశాఖపట్నం, గుల్బర్గా ఇలా ట్రాన్స్‌ఫర్ల మీద తిరుగుతూ డ్యూటీ ఆఫీసర్‌గా చేరిన శంకర్ స్టేషన్ డైరెక్టర్ హోదాలో ఆకాశవాణిలో 1995లో రిటైరయ్యేదాకా అడపాదడపా తప్ప బొమ్మల జోలికే వెళ్ళక – తాను రిటైరయ్యాకే పెన్సిల్ చేతబట్టి జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులయిన వివిధ రంగాలకు చెందిన వారెందరెందరినో తన పెన్సిల్ గీతల్లోకి అద్భుతంగా దింపి, వేలాది బొమ్మలు సంతరించారు.




"నీ బొమ్మల్లో కళ్ళు మాట్లాడుతాయిరా!" అని అన్న బాపు చేతనే ప్రశంసలు అందుకోవడమే కాదు, అన్నగారు సూచించిన ఎందరెందరినో తన లేఖల్లోకి చేర్చి చిత్రించానని ఆనందంగా చెప్పేవారు.

శంకర్‌గారు వేసిన ప్రముఖుల పెన్సిల్ రేఖాచిత్రాలు – 'కలంరేఖలు', నాదరేఖలు', హాసరేఖలు' వంటి పుస్తకాలుగా రూపొందడం మాత్రమే కాదు, ఆయన వేసిన చిత్రాలతో సింగపూర్, మలేసియా, పాల్‌ఘాట్, బెంగుళూర్, మైసూర్‌లలో పలు ఎగ్జిబిషన్‌లు కూడా జరిగాయి. ముఖ్యంగా అపురూప సంగీత కళామూర్తుల బొమ్మలను శంకర్‌గారిని జీవిత సాఫల్య పురస్కారం (లైఫ్‌టైం అచీవ్‌మెంట్)తో, ముప్పైవేల రూపాయల నగదుతో సత్కరించింది. 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' గ్రంథంగా సంతరింపచేసుకున్నమాటే ఆయన చేతిచలవే!

ప్రతిష్ఠాత్మక బాపుగారి పేర ఏర్పడిన 'అవార్డు' బాపు తమ్ముడిగా కాదు ఒక ప్రముఖ చిత్రకారుడిగానే ఆయనను వరించింది. తనకు ప్రేరణ అన్నయ్యేననీ, రిటైరయ్యాక తన శ్రీమతి ప్రోత్సాహంతోనే ఇన్నివేల బొమ్మలు వేసాననీ అన్నారాయన. అదొక అపురూప సందర్భం.

'శంకర్' 1936 ఫిబ్రవరి 20న పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో శ్రీ వేణుగోపాల రావు, సూర్యకాంతమ్మలకు కలిగిన ఒక అమ్మాయి, నలుగురు అబ్బాయిల్లో మూడో అబ్బాయిగా పుట్టారు.

బాపుగారు తన తోడిది తన లోకంగా బొమ్మల ప్రపంచంలో విహరిస్తుంటే, ఇంటి చిన్నా చితకా పనులన్నీ శంకర్‌గారే నిర్వహించేవారట! అన్నయ్య బాపు ముందు ఎప్పుడూ నిలుచుని వుండే నైజమే! తానెంత పెద్ద హోదాలోకి వచ్చినా సరే! అదే భయప్రీతులతో వుండేవారు. బాపు, రమణల స్నేహం ఆ ఇరు కుటుంబాలకూ అభ్యుత్థానం. రమణగారే అందరికీ పెద్దదిక్కుగా ఉండేవారు. రమణగారి అబ్బాయి వర ముళ్ళపూడి శంకర్ గారి పెద్దమ్మాయి అరుణను వివాహమాడడంతో ముళ్ళపూడి వెంకటరమణ, శ్రీదేవి దంపతులు శంకర్ గారికి వియ్యంకులయ్యారు.



**పెన్సిల్ డ్రాయింగ్ ప్రవీణ – శంకర్ నారాయణ**

పెన్సిల్ డ్రాయింగ్ రుషి,  
మితభాషి – మృదుభాషి,  
హితైషి – మహామనీషి,  
పెన్సిల్ చిత్రకళారారాజు  
శంకర్ నారాయణ సత్తిరాజు!  
సౌమ్యుడు, సహృదయుడు  
విశ్వవిఖ్యాత తెలుగు చిత్రకారులు  
చలనచిత్ర దర్శకులు బాపు  
గారికి స్వయానా సోదరుడు  
వీరు పెన్సిల్ 'పోట్రయిట్స్'లో  
'న్యూ'–స్వింగ్  
పెన్సిల్ డ్రాయింగ్‌లో న్యూస్ వింగ్  
అపురూపం వీరు గీసిన 'రూపురేఖలు'  
అపూర్వం వీరి చిత్రకళారేఖలు  
నవ చిత్రకళాకారులకు  
ఇవి పెన్సిల్ చిత్ర కళాలేఖలు  
ధన్యులు వీరు చిత్రించిన 'ప్రముఖులు'!  
వీరికి అన్నం పెట్టినది ఆకాశవాణి  
వయసు ఎనిమిది పదులైనా  
అలసి ఎరుగరు అసలు  
అమరులైన – అరుదైన చిత్రకారులు,  
చిరంజీవులు శంకర్ నారాయణ  
వారి చిత్రాల రూపంలో చిరకాలం  
మన కళ్ళముందు మసలు.

–బి.యమ్.పి. సింగ్

ఆకాశవాణిలో మద్రాస్‌లో డ్యూటీ ఆఫీసర్ అనబడే ట్రాన్స్‌మిషన్ 'ఎగ్జిక్యూటివ్' పోస్ట్‌లో 1963 లో శంకర్ జాయినయ్యారు. మద్రాసు వివిధభారతి స్టేషన్ డైరెక్టర్‌గా 1995లో పదవీ విరమణ చేసారు.

నిజానికి రిటైరయిన తరువాతనే శంకర్ తన చిత్రకళను ద్విగుణీకృతం చేసుకున్నారు.

బాలీవుడ్ ప్రసిద్ధ నటుడు అమితాబ్‌బచ్చన్ శంకర్ వేసిన తన బొమ్మకు ప్రతిస్పందిస్తూ "నా డ్రాయింగ్ రూమ్‌లో మీ బొమ్మే ప్రముఖ స్థానం ఆక్రమించుకుంటుంది" అని మురిసిపోగా, ఆర్.కె.లక్ష్మణ్, శంకర్‌గారు వేసిన తన ముఖచిత్రం అందుకుని, శంకర్‌గారికి ఫోన్ చేసి ప్రశంసిస్తూ– 'అయామ్ ఫ్యాన్ ఆఫ్ బాపు' అనడం జరిగింది.

"ఆర్.కె.లక్ష్మణ్ మెచ్చుకోవడం నీకూ, నాకూ కూడా గొప్పేరా!" అన్నారట బాపు.

ఇటీవల ఆంధ్రప్రభ కర్ణాటక ఎడిషన్‌లో రోజువారీగా ఆయా దినాలలోని ప్రముఖుల జయంతులు, వర్ధంతులు శంకర్ వేసిన బొమ్మలతో ఓ కాలమ్‌గా వచ్చింది.

హాస్యానందంలో నెలనెలా కార్టూనిస్టులకు పుట్టినరోజు శుభాకాంక్షలను శంకర్‌గారు గీసిన బొమ్మలతోనే చూస్తున్నాం.

శంకర్ నారాయణగారు రిటైరయ్యాక– బొమ్మలు వేయడానికి ఎంతో ప్రోత్సహించిన భార్య మరణం తట్టుకుని, ఆయన ఆవిడ చెప్పినట్లు తన పెన్సిల్ బొమ్మలతోనే కాలం వెళ్ళదీసారు.

సాధారణంగా రచయితల రచనలకు చిత్రకారులు బొమ్మలు వేస్తారు. కానీ శంకర్ గారి బొమ్మలకు–(ఆ బొమ్మల్లోని వారి విశేషాలను) రచన చేస్తూ పుస్తకాలు వెలువడడం అనేదే విశేషం! ఆ పుస్తకాల్లో ఆయన బొమ్మలకే ప్రాధాన్యం. ఆయన పెన్సిల్ ఒరిజనల్స్ గొప్ప నిధులు. పెన్సిల్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన గొప్ప చిత్రకారుడెవరయినా వున్నారా? అంటే శంకర నారాయణ గారినే తరతరాలు చెప్పుకోవాలి. ఆ మహనీయుడిని జూలై 9 న కోల్పోవడం మన తెలుగుల దురదృష్టం!

ఇపుడు 'పెన్సిల్' విలాపానికి అంతే లేదు! వారికిదే అశ్రునివాళి!

# బుజ్జి హనుమా!



ఏయ్ బంటీ! ఆ చేపని ఎక్కడికి తీసుకెళుతున్నావ్?
ఇదా... ఇదీ... ఈ చేప నీళ్ళల్లో మునిగిపోతుంటేనూ... రక్షించా!
చాలా థాంక్స్... ఈ చేపకి నీ గోళ్ళు తగిలాయి... ప్రథమ చికిత్స చేయాలి... ఇటివ్వు!
ప్రథమ చికిత్స అంటే తెలుసుగా... ముందుగా నీళ్ళతో కడగాలి! అందాక ఆ పళ్ళు తింటూ ఇంటికెళ్ళు!
THE



## మల్లాది వెంకటకృష్ణమూర్తి

# సుందరి-సుబ్బారావు

## (వీళ్ళ పెళ్ళైంది!)

**ఇందులో జరిగిన కథ ఉండదు... అంతా జరుగుతున్న కథనే!.. కాబట్టి ఇక్కడ్నుంచే మళ్ళీ చదవటం మొదలెట్టేయండి!**

**"మన షష్ఠిపూర్తికి రిసెప్షన్‌లో నేను మామూలు డ్రస్‌ని వేసుకోను. వెండి దారంతో చేసిన చీర వేసుకుంటాను." సుందరి సుబ్రావ్‌కి చెప్పింది.**

**"వెండి దారం చీరే వేసుకోవాలని ఎందుకు అనుకున్నావు?" సుబ్రావ్ ప్రశ్నించాడు.**

**"నా జుట్టు వెండి రంగు కాబట్టి."**

**వెంటనే ఫక్కున నవ్వి సుబ్రావ్ అడిగాడు.**

**"నేనూ నిన్ను ఆదర్శంగా తీసుకుంటే రిసెప్షన్‌లో అంతా నా వంకే చూస్తారు తెలుసా?"**

**సుబ్రావ్‌కి పూర్తి బట్టతల వచ్చేసింది.**

**సుందరి** చీరల షాప్‌కి వెళ్ళి చూసిన రెండు చీరల్లో ఒకటి వెంటనే ఎన్నిక చేసేసింది.

చీరల షాపు వాడు ఆశ్చర్యపోయి అడిగాడు.

"అదేమిటండీ? ఇంత త్వరగా చీరని ఇంతకు మునుపెన్నడూ మీరు ఎన్నిక చేయలేదు? కనీసం వంద చీరలైనా చూసేవారు కదా?"

"ఇది మా షష్ఠిపూర్తికి వచ్చే మా ఆడపడుచుకి లెండి. ఇప్పుడు నేను కట్టుకోడానికి కొన్ని చీరలని చూపించండి." సుందరి కోరింది.

**షష్టి** పూర్తి ఉత్సవాన్ని జరిపించడానికి వచ్చిన పురోహితుడ్ని సుబ్రావ్ అడిగాడు.

"మీకు పాపపుణ్యాల గురించి తెలుసా?"

"తెలుసు... ఏమిటి మీ అనుమానం?" ఆయన ప్రశ్నించాడు.

'ఇతరులని కష్టపెట్టి మనం డబ్బు చేసుకోవడం పాపం అన్నది నిజమేనా?"

"అవును! నిజమే." ఆయన చెప్పాడు.

"ఐతే నాకు పెళ్ళి చేయించినందుకు మీరు తీసుకున్న సంభావన పదివేల నూట పదహార్లు నాకు తిరిగి ఇస్తారా? లేక ఆ పాపభారాన్ని మోస్తారా?" సుబ్రావ్ అడిగాడు.

**ఆ** క్రతువుని జరిపించడానికి వచ్చిన పురోహితుడ్ని చూడగానే సుందరికి ఆయన మొహం పరిచయం ఉన్నట్లుగా అనిపించింది.

"ఈయన్ని గుర్తు పట్టలేదా?" సుబ్రావ్ అడిగాడు.

"గుర్తు పట్టాను. కాకపోతే పూర్వం కూడా ఇలాంటి విషాద సందర్భంలోనే చూసాను."

"ఎప్పుడు? నేను అపరాలు చేయను." ఆ బ్రాహ్మణుడు తెల్లమొహం వేసి చెప్పాడు.

"మా పెళ్ళి జరిపించినప్పుడు." సుందరి చెప్పింది.

**మనవరాలు** బాత్‌రూం లోకి మేకప్ కోసం వెళ్ళి ఎంతసేపటికీ బయటకి రాకపోయే సరికి సుబ్రావ్ అరిచాడు.

"మీ అమ్మమ్మ చూడు. మేకప్ చేసుకోలేదు."

"అమ్మమ్మకి మేకప్ అవసరం లేదు." మన వరాలు చెప్పింది.

ఆ మాటలకి సుందరి సంతోషపడింది.

తర్వాతి మాటలు వినగానే అది చల్లారి పోయింది.

"అమ్మమ్మ వంక ఎవరూ చూడరు."

**"మీ** ఆవిడేది?" కురంగేశ్వర్ సుబ్రావ్‌ని అడిగాడు.

"నా పక్కనే ఉందిగా? ఓ... గుర్తు పట్టలేదా? 1990లలో మా ఇంట్లో టీవీ లావుగా, మా ఆవిడ సన్నగా ఉండేది. ఇప్పుడు టీవీ సన్నబడి మా ఆవిడ లావైంది." సుబ్రావ్ వివరించాడు.

**ఆ** ఫంక్షన్‌కి వచ్చిన మిత్రుడు కురంగేశ్వర్ ఇలా వాపోయాడు.

"ఓ బార్బర్ తప్పు చేస్తే అది ఓ కొత్త హెయిర్ స్టైల్.

ఓ టైలర్ తప్పు చేస్తే అది ఓ కొత్త ఫేషన్.

ఓ డ్రైవర్ తప్పు చేస్తే అది ఓ కొత్త దారి.

ఓ ఇంజనీర్ తప్పు చేస్తే అది కొత్త వెంచర్.

ఓ భార్యాభర్తలు తప్పు చేస్తే అది ఓ కొత్త జనరేషన్.

ఓ సైంటిస్ట్ తప్పు చేస్తే అది ఓ కొత్త ఇన్‌వెన్షన్.

ఓ రాజకీయనాయకుడు తప్పు చేస్తే అది ఓ కొత్త చట్టం.

ఓ బాస్ తప్పు చేస్తే అది ఓ కొత్త ఆలోచన.

ఓ భర్త తప్పు చేస్తే మాత్రం అది తప్పు మాత్రమే."

**"రేష్మి** నన్ను బాధించింది." గ్రీష్మారావు చెప్పాడు.

"సీత కూడా నన్ను బాధించింది." కురంగేశ్వర్ చెప్పాడు.

"రేష్మి నన్ను వదిలేసి బాధించింది."

"సీత నన్ను పెళ్ళి చేసుకుని బాధించింది." కురంగేశ్వర్ చెప్పాడు.

**"మన** మిత్రులు అందరిలోకి నేను కుక్కుటేశ్వరరావుని మిస్ అవుతున్నాను." గ్రీష్మారావు చెప్పాడు.

"నీకు వాడంటే అంత ఇష్టం అని నాకు తెలీదే?" సుబ్రావ్ చెప్పాడు.

"అదేం కాదు. కుక్కుటేశ్వర్రావ్ పోయాక నేను వాడి భార్యనే పెళ్ళి చేసుకున్నాను." గ్రీష్మారావు వివరించాడు.

**"అవునూ!** నీ పేరు పక్కన బిఏ అనే బోర్డుండేది. ఇప్పుడు ఎంఏ అని ఉంది. అది ఎప్పుడు చదివావ్?" సుబ్రావ్ గ్రీష్మారావుని అడిగాడు.

"నా పెళ్ళాం పోయింది కాబట్టి బిఏ, అంటే బేచులర్ ఎగైన్ అనే బోర్డ్ పెట్టుకున్నాను. ఇప్పుడు మళ్ళీ పెళ్ళైంది కాబట్టి ఎంఏ. ఎంఏ అంటే మేరీడ్ అగైన్ అనే బోర్డ్ ఉంచాను." గ్రీష్మారావు చెప్పాడు.

**"నువ్వు** ప్రేమించిన ఆమెతో నీ పెళ్ళి తప్పిపోయిందటగా?" బాబాయ్ కంకాళయ్య చిన్న కొడుకుని సుబ్రావ్ అడిగాడు.

"అవును!"



"మీ నాన్న కోటీశ్వరుడు అని చెప్పలేకపోయావా?"

"చెప్పాను. ఆమె ఇప్పుడు నాకు సవతి తల్లి కాబోతోంది."

**"నీ** భార్య పోయాక ఇంకో పెళ్ళి ఎందుకు చేసుకోలేదు?" సుబ్రావ్ మిత్రుడ్ని అడిగాడు.

"ఎందుకంటే, పసుపుతాడు= పెళ్ళి.

"బొడ్డు తాడు= కొడుకు.

"ఉరి తాడు= రెండో భార్య అని తెలుసు కాబట్టి." అతను జవాబు చెప్పాడు.

**"మా** వారికి ఏదో మానసిక జబ్బు వచ్చిందన్న భయం ఏర్పడింది." ఆ ఫంక్షన్‌కి వచ్చిన సైకియాట్రిస్ట్‌తో సుందరి చెప్పింది.

"ఎందుకలా అనుకుంటున్నారు?" అతను అడిగాడు.

"ఒకోసారి కొన్ని గంటల పాటు నేను మాట్లాడినా, అసలు నేను చెప్పేదాంట్లో ఒక్క మాట కూడా ఆయన చెవికెక్కినట్లుగా అనిపించదు. ఏం రియాక్షన్ ఉండదు."


"అది రోగ లక్షణం కాదు. గొప్ప గిఫ్ట్." పెళ్ళైన ఆ డాక్టర్ చెప్పాడు.

**షష్టిపూర్తికి** అష్టావధానమే మేలని దాన్ని ఏర్పాటు చేసారు. అప్రస్తుత ప్రసంగి ఇలా అడిగాడు.

"అయ్యా! కీర్తిశేషులు ఇద్దరూ పెళ్ళి చేసుకుంటున్నామని, రమ్మని నాకో శుభలేఖ వచ్చింది. దానికి వెళ్తే తిరిగి వస్తానా?"

"పెళ్ళి పందిరికి వెళ్ళి ఎందుకు తిరిగి రారు? శుభలేఖ ఇంకోసారి చదివి చూడండి. కీర్తి అనే అమ్మాయిని శేష అనే అబ్బాయి పెళ్ళి శుభలేఖ అది." అష్టావధాని చెప్పాడు.

**"స్వామీ!** తమిళనాడులో జంతువులతో ఆడే జల్లికట్టు చాలా ప్రమాదకరమైన ఆట. దాని కన్నా ఇంకా ప్రమాదకరమైన ఆట ఉందా?" అప్రస్తుత ప్రసంగి అడిగాడు.




"ఉంది నాయినా! దాని పేరే తాళికట్టు." అష్టావధాని చెప్పాడు.

**"మా** ఆయన ఏం చేసినా కలిసి రాదు." ఆ ఫంక్షన్‌కి వచ్చిన ఈగ చిన్నగా నిట్టూర్చి చెప్పింది.

"ఏం? ఏం జరిగింది?" సుందరి ప్రశ్నించింది.

"మా వారు అన్ని ప్రీమియాలని పూర్తిగా కట్టాకే ఎల్లైసి డబ్బు చేతికి వచ్చింది." ఈగ వివరించింది.


"మా వారూ అంతే." సుందరి కూడా నిట్టూర్చి చెప్పింది.


**"నాకు** ఇంకా తినాలనిపిస్తే అది మా అమ్మ చేసినట్లు. ఇంక చాల్లే అనిపిస్తే మా ఆవిడ చేసినట్లు." భోజనాల దగ్గర సుబ్రావ్ చెప్పాడు.

**"ఏరా?** నువ్వేదో సర్జరీలో పొరపాటు చేసావని, నీ మీద నీ పేషెంట్ భార్య కేసు వేసిందని విన్నాను. నిజమేనా?" సుబ్రావ్ కంటి డాక్టరైన తన అన్న మనవడ్ని అడిగాడు.

"నిజమే! నేను ఆయన కళ్ళకి ఆపరేషన్ చేసాక ఆయనకి భార్య మీద ఆసక్తి పూర్తిగా చచ్చిపోయిన మాట నిజమే. కాని నేను చేసింది కేటరాక్ట్ ఆపరేషన్ కాబట్టి జడ్జి ఆ కేస్‌ని కొట్టేసాడు." మనవడు వివరించాడు.

**సుబ్రావ్** నించి షష్టిపూర్తి ఆహ్వానం అందు






కున్న కొందరు దానికి హాజరు కాలేకపోయారు. ఎలాగంటే, అది జరిగే హోటల్‌లోని రెండు తలుపుల మీద 'పెళ్ళి కొడుకు తరఫు వారికి' 'పెళ్ళి కూతురు తరఫు వారికి' అనే బోర్డులు కనిపించాయి.

అప్రావ్ పెళ్ళి కొడుకు తరఫు వారికి అనే తలుపు తెరచుకుని లోపలకి వెళ్ళాడు.

లోపల ఇంకో రెండు తలుపుల మీద 'బంధువులు, స్నేహితులు' అని రాసి ఉంటే బంధువులు అనే తలుపు తెరచుకుని లోపలకి వెళ్ళాడు.

మళ్ళీ రెండు తలుపులు కనిపించాయి.

ఓ దాని మీద 'బహుమతులు తెచ్చిన వారు, రెండో దాని మీద బహుమతులు తేని వారు' అన్న బోర్డులు కనిపించాయి.

అతను బహుమతులు తేని వారు తలుపు తెరచుకుని వెళ్తే హోటల్ వెనక రోడ్డు మీదకి వచ్చారు.

**షష్టిపూర్తికి** ఢిల్లీరావ్ మిత్రుడైన ఓ జర్నలిస్ట్ కూడా వచ్చాడు. అతను ప్రశ్నలు వేసాడు.

**"చిన్నప్పుడు** మా అమ్మ అనేది, 'నీకేం తెలీదురా. మాట్లాడక' అని.

"పెద్దయి పెళ్ళయ్యాక నా పెళ్ళాం అనేది, 'మీకేం తెలీదండి. ఊరుకోండి' అని.




"వయసు పైబడ్డాక నా కూతురు కూడా ఇప్పుడు, 'మీకేం తెలీదు నాన్నగారు. మీరు ఊరుకోండి' అంటోంది.

నాకేం తెలుసని మీరు నన్ను ఇంట్రవ్యూ చేస్తారు?" సుబ్రావ్ నవ్వుతూ ప్రశ్నించాడు.

**"ముందుగా** భార్య మీద మీ అభిప్రాయం చెప్పండి." అతను కోరాడు.

"రెండు అభిప్రాయాలు చెప్తాను!...

ఈ లోకంలో రెండు పనులు చేయడానికి చాలా కష్టపడాలి. మన బుర్రలోని ఆలోచనలని ఎదుటి వారి బుర్రలోకి ఎక్కించడం ఒకటి. ఇతరుల జేబుల్లోని డబ్బుని మన జేబులోకి తెచ్చుకోవడం రెండోది.


కాని మొదటిది టీచర్స్, రెండోది వ్యాపార వేత్తలు విజయవంతంగా చేస్తున్నారు. కాని ఈ రెంటినీ సమర్థవంతంగా చేసేది మాత్రం ఒక్క భార్యే."

**"రెండో** అభిప్రాయం?"

"సృష్టి ఆడవాళ్ళకి సౌందర్యాన్ని ఇచ్చింది. చందమామ లాంటి మొహం, చేపల్లాంటి కళ్ళు, చక్కటి కురులు, నెమలి నడక, గులాబీ పెదాలు, కోకిల కంఠం, తేనె లాంటి తియ్యదనం... ఇవన్నీ ఇచ్చిన సృష్టి ఏం చేసిందో తెలుసా?...

కత్తెర లాంటి నాలుకని కూడా ఇచ్చింది.

దాంతో మొత్తం అన్నీ విలువ లేనివి అయిపోయ్యాయి." సుబ్రావ్ చెప్పాడు. **(సశేషం)**




# కార్టూన్ పోటీ ఫలితాలు



**శ్రీ**మతి అన్నం భాగ్యవతి (బాచి) స్మారక కార్టూన్ల పోటీ మూడవ సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా మన తెలుగు కార్టూనిస్టులందరికీ శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు.

ఈసారి పోటీకి అత్యధికంగా దాదాపు రెండొందల కార్టూన్లు వచ్చాయి. మొత్తం 87మంది కార్టూనిస్టులు పాల్గొన్నారు. చాలా మంచి మంచి కార్టూన్లు రావడం మరియు యువ నూతన కార్టూనిస్టులు పాల్గొనడం ఆనంద దాయకం. నా కల నెరవేరింది. కొత్తవారికి నా పోటీలో ఉత్సాహమివ్వాలనే నా ఆశయం నెరవేరినేట్లు.

బహుమతులు నూతన కార్టూనిస్టులకు మరియు ఇరు రాష్ట్రాల వారికి అందజయడం కూడా నాకు ఆనందంగా ఉంది.

ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నా గానీ పోటీలు ఆప కుండా కొనసాగించాలనే నా లక్ష్యానికి కార్టూనిస్టులందరూ సహకరించినందుకు ధన్యవాదాలు.

ఈసారి సభ నిర్వహణ కష్టం కనుక మిత్రులు సహ కరించగలరని ఆశీస్తున్నాను.

బహుమతులు విజేతలకు ఆగష్టు25 లోపలే అందజేయ గలనని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.


ఎప్పట్లాగానే ఈ సారి కూడా విజేతల కార్టూన్లతోపాటు పాల్గొన్న ప్రతి కార్టూనిస్టు ఒక కార్టూన్‌తో సావనీర్ వెలువరిస్తున్నాము. దానిని కూడా మిత్రులకు త్వరలో అందజేయగలను.

ఈ పోటీ నిర్వహణలో ఇతోధికంగా ఎప్పటిలాగానే సహకరించే మన మిత్రులు హాస్యానందం రాముగారికి ప్రత్యేక నమస్కారములు.


అలాగే తోటి పోటీ నిర్వహకులు తెలుగుతల్లి, కెనడా వారికి, శ్రీ ఎస్.వి.రమణగారికి, నాతో ఎప్పుడూ తోడుగా అన్ని కార్య క్రమాల్లో వెన్నంటి ఉంటే శ్రీ పద్మదాస్‌గారికి నాప్రత్యేక ధన్యవాదాలు. విజేతలకు మరొక్కసారి అభినందనలు.

**-బాచి, కార్టూనిస్టు.**


**మొదటి బహుమతి రూ.5000/-లు పొందిన కార్టూన్**




**రెండవ బహుమతి రూ.3000/-లు పొందిన కార్టూన్**



## మూడవ బహుమతి రూ.2000/-లు పొందిన కార్టూన్




హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన– బాచి పురస్కారం, సోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక పురస్కారం, శ్రీగన్నవరపు సరోజినీ సత్యనారాయణమూర్తిగారి స్మారక కార్టూన్ పోటీలు... ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీబాచిగారు సమన్వయించారు. వారికి ధన్యవాదాలు. పోటీలకు చాలామంచి కార్టూన్లు వచ్చాయి. కార్టూనిస్టులందరికీ అభినందనలు. విజేతలకు శుభాకాంక్షలు. ఈసారి ఎక్కువమంది కొత్తవాళ్ళు (కార్టూన్లు వేయడం మానేసిన వాళ్ళూ మళ్ళీ మొదలెట్టి) పంపారు. చాలా సంతోషించాల్సిన పరిణామం.

కార్టూనిస్టులను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న పోటీ నిర్వహకులకు నా హృదయ పూర్వక అభినందనలు. **–ఎడిటర్**


## జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు – ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి














# కామేశం....
# కర్రీపాయింటూ!

సూరంపూడి విశ్వం-733230190



**కామేశం ఆఫీసునుంచి నీరసంగా ఇంటికి వచ్చి... కుర్చీలో కూలబడ్డాడు నిట్టూర్పు విడుస్తూ.**

**లోపలినుండి బామ్మ– "వచ్చావా కాముడూ!" అంటూ ఆప్యాయంగా మంచినీళ్ళ గ్లాసు చేతికి అందించింది.**

**"బామ్మా! నేనీ ఉద్యోగం చేయనే!" అన్నాడు కామేశం విచార వదనంతో.**

**'బామ్మా! నేను ఆత్మహత్య చేసుకుంటానే.' అన్నాడేమో అన్నంత కంగారుపడింది బామ్మ.**

**"మరి ఉద్యోగం మానేసి ఎలా బతుకుతావురా?" అంది అమాయకంగా బామ్మ.**

"కర్రీ పాయింట్ పెట్టుకుని!" అన్నాడు కామేశం విప్పిన చొక్కాని మేకుకి తగిలిస్తూ.

'జేబులు కొట్టి' అన్నాడేమో అనంత కంగారు పడింది బామ్మ మళ్లీ! పైగా 'వీడికేదో గాలి తగిలినట్టుంది దిష్టి తీసి పారెయ్యాలి!' అని నిర్ణయించుకుంది మనసులో.

"ఒరేయ్ కామేశం! మీ అమ్మానాన్నా పోయి సంవత్సరాలు తామరాకు మీద నీటిబొట్టులా జారిపోయాయి. ఇంకా నేను రేపో మాపో రాలిపోక తప్పదు. ఉద్యోగంలో స్థిరపడ్డావు కదా! ఓ ఇంటివాడిని చేసి నిశ్చింతగా పోదా మనుకున్నాను. మధ్యలో ఈ గొడవేమిట్రా!" అంది జాలిగా.

"కర్రీ పాయింట్ ఏదో అన్నావు! అంటే ఏమిటిట?"అంది బామ్మ అమాయకంగా.

"రకరకాల కూరలు రుచిగా వండి అందరికీ అమ్మడం అన్నమాట!" అన్నాడు కామేశం హుషారుగా.

"ఛ! అదేం పనిరా కామేశం! కూరలు అమ్ముకోవడం ఏమిటి ఖర్మ. మన ఇంటా వంటా లేదాయె." అంది బామ్మ రవంత కోపంగా.

"పిచ్చి బామ్మా! నీకు తెలియదు కాలం ఎంతగా మారిపోయిందో! ఈ యాంత్రిక యుగంలో మనిషికి క్షణం తీరిక వుండడం లేదు. ఆడవాళ్ళు చదువులు, ఉద్యోగాల ధ్యాసలో పడి కమ్మగా వండడం, వడ్డించడం మర్చిపోతున్నారు. ఏదో వండుకుంటున్నాం, తింటున్నాం! అన్న ధ్యాసే తప్పితే, కమ్మటి కూరలు, రుబ్బురోలు పచ్చళ్ళు, రాచ్చిప్ప పులుసులకు, మహత్తరమైన రుచులకు దూరం అయిపోతున్నారు." అన్నాడు కామేశం.

"వాళ్లకి చేతకాక అనడం లేదు. సమయం సరిపోక. పిల్లల్ని స్కూలుకి, భర్తని ఆఫీసుకు, పంపించి వండినవి తాను కూడా ఇంత బాక్సులో పెట్టుకుని హడావిడిగా ఆఫీసుకు వెళ్లిపోవడం తోటే సరిపోతోంది ఆడవారికి."

"సరే అయితే అలాగే చెయ్యి! ఉదయం వెళ్లి రాత్రయేసరికి రెక్కలు ముక్కలు చేసుకుని ఇంటికి వచ్చే ఆ ఉద్యోగం కన్నా, ఇంటిపట్టునే వుండి నాలుగు రాళ్ళు సంపాదించుకోవడం మంచిదేగా!" అంది బామ్మ.

✦✦✦

ఒక మంచిరోజు చూసుకుని కామేశం తన పెంకుటింటి వసారాలో కర్రీపాయింటు ప్రారంభించాడు.

నెమ్మది నెమ్మదిగా ఒకరొకరు రావడం మొదలుపెట్టారు. అంతేకాకుండా అతి తక్కువ కాలంలోనే కామేశం కర్రీపాయింటులోని రుచికరమైన కూరలు, పచ్చళ్ళు గురించి అనేక మంది తినడం, కొనడంలో ఇంతింతై, వటుడింతై అన్నట్టుగా పెద్దది అయింది.


బామ్మ చక్కని రుచులు జోడించి, కందా బచ్చలి, గుత్తివంకాయ కూర, ఆవపెట్టిన పనస పొట్టు కూర, రాచ్చిప్పలో ముక్కలపులుసు, అనేక రకాల పచ్చళ్ళతో వంటలు చేసేది. కామేశం కర్రీపాయింటు మూడు పచ్చళ్ళు – ఆరు కూరలుగా అభివృద్ధి చెందింది.

✦✦✦

ఒకరోజు కామేశం కూరల సంచీతో బజారు నుండి ఇంటికివచ్చి నీరసంగా కుర్చీలో కూర్చున్నాడు. ప్రక్కనే వున్న బిందెలోని మంచినీళ్ళు గ్లాసుతో ముంచుకుని త్రాగాడు.

అంతలోనే బామ్మ లోపలినుండి వస్తూనే– "నీకో శుభవార్తరా కామేశం!" అంది.

"ఏంటి బామ్మా! అంతటి శుభవార్త?" అన్నాడు కామేశం ఆశ్చర్యంగా.




"నువ్వు బయటికి వెళ్లిన అరగంటకి పక్క సందులో వుంటున్న స్కూలు మాస్టారు పతంజలిగారు వచ్చారు. వారి అమ్మాయి పెద్దమనిషి అయ్యిందట. ఎల్లుండి భోజనాలు పెట్టుకుంటున్నారుట. నీకు వీలయితే వంటకు వస్తావేమోనని కనుక్కుందామని వచ్చారు. ఇరవైమందికి వంట చేయాలిట!" అంది.

ఆ మాటలు విని, "బామ్మా! నేనా? అంతమందికి వంట చేయగలనా? ఏదో కూరలు, పచ్చళ్ళు నీవు నేర్పావు కనుక రుచిగా వండుతున్నాను. నేను వెళ్ళను." అన్నాడు కామేశం.

"పిచ్చి సన్నాసీ! నీకు అలవాటయిందిగా? ఇటువంటి చిన్న చిన్నవి వప్పుకుంటే మరో నాలుగు ఎక్కువ రాళ్ళు సంపాదించుకోవచ్చు. నా మాట విని వెళ్ళు. ఎన్నాళ్లిలా కూరలు ముందేసుక్కూర్చుంటావు?" అంది బామ్మ.

క్షణం ఆలోచించాడు కామేశం. 'ఒక అయిడియా జీవితాన్నే మార్చేస్తుంది.' అని ఎక్కడో విన్నాడు. దాన్ని నిజం చేసుకోవాలి. 'ఇలాగ చిన్నా చితకా వంటలు వప్పుకుంటుంటే త్వరలోనే కేటరింగు సెక్షను ప్రారంభించవచ్చు ఎవరినయినా అసిస్టెంటుగా పెట్టుకుని...' ఇలా ఆలోచించి వెంటనే– "సరే బామ్మా!... అలాగే వెళతాను. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష!" అన్నాడు నవ్వుతూ.



✦✦✦

కామేశం ఆలోచిస్తున్నాడు ఇంట్లో మంచం మీద పడుకుని. పతంజలి మాస్టారింటికి వంటకు వెళ్లడానికి రెండు రోజుల సమయం వుంది. ఏ రకాల వంటలు చేసి వారందరినీ మెప్పించవచ్చు' అని.

అంతలో బామ్మ వచ్చి ప్రక్కన కూర్చుంది.

"ఒరేయ్ కామేశం! జీవితంలో స్థిరపడ్డావు. సంపాదనకు లోటు లేదు. ఇప్పటికయినా, నువ్వు సరే అంటే సంబంధం చూస్తాను." అంది ప్రేమగా తల నిమురుతూ.

"కానీ బామ్మా! ఒక కండిషను... నాకు నచ్చిన వంటలు చేసే అమ్మాయినే చేసుకుంటాను. సరేనా?" అన్నాడు కామేశం.

"వెనకటికి ఎవరో పిచ్చి ముదిరింది! తలకు రోకలి చుట్టమన్నాడట. అలా వుంది నీ వరస! నీకు ఏ వంటలు నచ్చుతాయో ఆ పిల్లకి ఎలా తెలుస్తుందిరా కామేశం! ఏ కర్ణపిశాచో ఆ అమ్మాయికి చెప్పాలి." అంది బామ్మ రవంత కోపం ప్రదర్శిస్తూ.

"సరే బామ్మా! నీ ఇష్టమే నా ఇష్టం! సరేనా!" అన్నాడు కామేశం.


✦✦✦

ఆ రాత్రి భోజనం ముగించి, కామేశం మంచం మీద పడుకుని ఆలోచించసాగాడు.

ఒక ఏడాదిలోపుగా అయినా కేటరింగ్ సౌకర్యం కలదు అన్న బోర్డు, అందరికీ తెలిసేటట్టు అందంగా వ్రాయించి ఏర్పాటు చేయాలి. పైగా కేవలం వంటకే కాకుండా కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించి, అందరి మెప్పు పొందాలి. అది ఎలాగ అంటే మొలకలు వచ్చిన గింజలు, కూరగాయల ముక్కలు కూడా భోజనాల దగ్గర విడిగా వుంచాలి. విడిగా రెండు టేబుల్స్ మీద ఉప్పు, కారం లేని చప్పని వంటలు కొన్ని చేసి అక్కడ చిన్న బోర్డు పెట్టాలి. 'షుగర్, బిపి గలవారికి ప్రత్యేకంగా' అని. ఇలా ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు కామేశం.

✦✦✦










మర్నాడే పతంజలి మేష్టారు ఇంట్లో భోజనాలు కనుక, ముందురోజు కామేశం వారింటికి వెళ్లాడు. వంటలు ఏమేమి చేయాలో కనుక్కునేందుకు.

మేష్టారు, భార్య చెప్పడం మొదలుపెట్టారు. కూరలు ఎటువంటివి చేయించాలా అని. అంతలో మేష్టారు అన్నారు– "మన పెద్దమ్మాయి మాధవిని పిలు. దానికి వంటలు బాగా వచ్చు కదా!.. రేపు పంక్తిలో ఎలాంటివి చేయిస్తే బాగుంటుందో చెబుతుంది." అన్నారు.

మాధవి వచ్చింది లోపలనుండి.

కామేశానికి పరిచయం చేసారు. మాధవి చెప్పడం మొదలుపెట్టింది. వాక్కాయపప్పు, ఆవపెట్టిన పనసపొట్టు కూర, పోపు బాగా వేసి నిమ్మరసం పిండిన అరటికాయ కూర, గుత్తివంకాయ కూర మెంతికారం పెట్టి, దోస ఆవకాయ, గుమ్మడికాయతో ముక్కలపులుసు... స్వీటు, హాటు అమ్మ నాన్న చెబుతారు." అంది.

కామేశం ఆశ్చర్యపోయాడు.

'ఇంత చక్కగా చెప్పేస్తోంది. ఇంకా ఎన్ని రకాల వంటలు వచ్చునో!' అనుకుంటూ లేచాడు.

✦✦✦

ఇంటికి రాగానే కామేశం బామ్మతో– "బామ్మా! నువ్వు అర్జంటుగా పతంజలి మేష్టారి పెద్దమ్మాయి మాధవి గురించి వివరాలు సేకరించు." అన్నాడు.

"సేకరించేందుకేముంది? ఆ అమ్మాయికి సంబంధాలు చూస్తున్నారు. పెద్ద కట్నాలు ఇచ్చుకోలేని కారణంగా కుదరడంలేదు. పిల్లంటావా ముత్యంలా వుంటుంది." అంది బామ్మ.

వెంటనే కామేశం అన్నాడు– "బామ్మా! మంచిరోజు చూసుకుని వెళ్లి కనుక్కో. నాకు ఆ పిల్ల నచ్చింది. కట్నాలు వద్దు. కానుకలూ వద్దు. వంటలు బాగా వచ్చుట. నా వ్యాపారాభివృద్ధికి ఇంతకన్నా ఏం కావాలి?" అన్నాడు.

✦✦✦

ఒక సుముహూర్తంలో... మంగళ వాయిద్యాల మధ్య, కామేశం మాధవి ఒక యింటివారయ్యారు.

తన కాళ్లకు నమస్కరిస్తున్న వారిద్దరినీ దీవిస్తూ– 'మొత్తం మీద కర్రీ పాయింట్ మా కామేషంగాడ్ని ఒక ఇంటివానిగా చేసింది' అని మనసులో ఆనందంగా అనుకుంది బామ్మ.

## శ్రీ గన్నవరపు సరోజినీ సత్యనారాయణ మూర్తి గారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు

### ఒక్కొంటికి రూ. 1,000/-

శ్రీ గన్నవరపు సరోజినీ సత్యనారాయణ మూర్తిగారి స్మారక కార్టూన్ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులందరికీ మరియు పోటీ విజేతలకు మా అభినందనలు. ఈ సారి పోటీకి 80 ఎంట్రీల ద్వారా 155 కార్టూన్లు వచ్చాయి.


ఈ సంవత్సరం తెలుగుతల్లి–కెనడా పోటీలు, మా తరపున నిర్వహించిన శ్రీ బాచిగారు, హాస్యానందం వారికి అనేకనేక ధన్యవాదాలు. ఈ పోటీల నిర్వహణ ఎంత కష్టమో మాకు అనుభవ పూర్వకంగా తెలుసు. మా కోసం అంత శ్రమ తీసుకున్న శ్రీ అన్నం శ్రీధర్ బాచి గారికి, హాస్యానందం సంపాదకులు శ్రీరాముగారికి మరియు ఇతర న్యాయనిర్ణేతలు శ్రీ ఎస్.వి.రమణ, శ్రీ పద్మదాస్ గారికి మనఃపూర్వక ధన్యవాదాలు.

–తెలుగు తల్లి కమిటీ



















**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం జరుగుతూంటుంది...

**ప్రస్తుతం...**

**"సర్! మీరిద్దరే తెగ మాట్లాడుతున్నారు. అందరూ మాట్లాడకుండా చూస్తున్నారు." అన్నాడు వాలంటీర్.**

**చందు అటు ఇటు ప్రేక్షకుల వంక చూసి, "అదిగో! ఆమె చూడు... ఎలా వాగుతుందో... వెళ్ళి ఆమెకు చెప్పు."అన్నాడు చందు.**

**"ఆమె నా పెళ్ళాం. చెబితే... వారం రోజులపాటు నన్ను కాల్చుకొని తింటుంది!"**

**"సరే! అదిగో... ఆ ముసలామె మాట్లాడుతోంది చూడు పో!"**

**"ఆమె... ఈ ప్రోగ్రాముకు ఎక్కువ చందా ఇచ్చిన యాదగిరి సార్ అమ్మ."**

**"అదిగో ఆ పిల్లలిద్దరు ఎలా మాట్లాడుకుంటున్నారో చూడు!"**

**"వాళ్ళలో ఒకతి నా కూతురు!"**

**"మరి ఆ పొడుగు మీసపాయన కూడా మాట్లాడుతున్నాడు కదా?"**

**"ఆఫీస్‌లో, ఆయన నా బాస్!"**

**"మరి, ఆ తెల్ల చొక్క ఆయన కూడా మాట్లాడుతున్నాడుగా?"**

**"ఆయన నాకు 10000 డాలర్లు అప్పిచ్చిన వ్యక్తి!"**

"అందరు...మాట్లాడతారు. కానీ వాళ్ళను మాత్రం ఏమీ అనవు. మేం మాట్లాడితే మాత్రం కార్యక్రమం డిస్టర్బ్ అవుతోందా?"

"....."

"కావాలంటే మేమూ నీకు సహాయం చేస్తాం గానీ, ఇక్కడుండి మమ్మల్ని చంపుకు తినకు. ఇదిగో...రామం... విడాకుల స్పెషలిస్ట్. నీ భార్యతో విడాకులు కావాలంటే చెపు! ఇప్పిస్తాడు. తెలుగోళ్ళకు 10% డిస్కౌంట్." అన్నాడు చందు.

"అబ్బా! డాన్స్ చూడరా!! అతడితో ఏంటి గొడవ!" అన్నాడు రామం.

చందు వేదిక వంక చూసేసరికి, సౌమ్య డాన్స్ అయిపోయింది.

అందరూ చప్పట్లు కొడుతున్నారు.

ఓలే తదేకంగా సౌమ్యనే చూస్తున్నాడు.

ఆమెను ఎలా కిడ్నాప్ చేయాలో ఆల్రెడీ పథకం సిద్ధంగా ఉంది.

"ఛీఛీ... నక్షత్రకుడిలా ఈ వాలంటీర్ చంపుకు తిన్నాడు. నేనసలు సౌమ్య నాట్యం చూడలేకపోయానురా!" అన్నాడు చందు బాధగా.

"ఫరవాలేదులేరా! పెళ్ళయ్యాక నీ కోసం రోజూ నాట్యం చేస్తుంది... నీతోనూ చేయి స్తుందిలే!"అన్నాడు రామం నవ్వుతూ.

"ఏది... నీ చేత నీ భార్య నాట్యం చేయిస్తుందే... అలాగా?" అన్నాడు చందు.

"ఏంటి సెటైరా? సరేరా! నీ పెళ్ళి కాని, నేను వేస్తా...సె...టై...ర్లు!" అన్నాడు రామం.

తర్వాత, ఓ కామెడీ స్కిట్ మొదలయ్యింది.

ఓలే మాత్రం, సౌమ్య వెళ్ళిన గ్రీన్ రూం వంక చూడసాగాడు.

తర్వాత మొదలైన కామెడీ స్కిట్ ఇది–

ఇప్పుడిప్పుడే తెలుగు నేర్చుకుంటున్న ఓ పిల్లవాడి కి ఎక్కువ తెలుగు డైలాగులు రాస్తే ఇబ్బందిపడతాడని ఈ స్కిట్ తయారు చేసారు. ఐతే, పేలే పంచ్ మాత్రం తెలుగు భాషను చిన్న చూపు చూసే తల్లిదండ్రులను ఉద్దేశించి మరీ చేసారు ఆ స్కిట్‌లో...

కొడుకు– అమ్మా అమ్మా...నువ్వు నాకు అబద్ధం ఎందుకు చెప్పావ్?

తల్లి– Hey, I have already told you, whenever you speak, just speak in English. Okay?

కొడుకు– Okay mom... నాకు Lie ఎందుకు చెప్పావ్?

తల్లి– Hey. Talk in English, only in English. Completely in English. Got it?

కొడుకు–Okay mom... I am asking completely in English. why did you lie to me?

తల్లి– Lie? When my son?

కొడుకు–You said, my little sister is an angel.

తల్లి–Yes, she is an angel.

కొడుకు– Then, why didn't she fly when I throw her from the second floor balcony?

తల్లి(గట్టిగా అరిచింది)– ఒరే! దున్న పోతా...అడ్డగాడిదా... సచ్చినోడా... తలకు మాసినోడా...ఎక్కడ పడేసావ్ రా దాన్ని?

కొడుకు– Mom, speak in English please.

పిల్లవాడి చెల్లెలు చప్పట్లు కొడుతూ–

"బాధలో ఉంటే, అమ్మకు తెలుగు తన్ను కుంటూ వచ్చేస్తుంది కదా అన్నయ్య!" అంది.

ప్రేక్షకులందరూ చప్పట్లు కొట్టారు. కొందరు భుజాలు తడుముకున్నారు.

ఇప్పటి వరకు వచ్చిన స్కిట్స్‌లో, ఇదొక్క స్కిట్టే ఓలేకు కాస్త అర్థమయ్యే స్కిట్. కానీ అతని ఏకాగ్రత మొత్తం గ్రీన్ రూం వైపే ఉంది. గ్రీన్ రూంకు ఇంకొందరు మహిళలు వెళ్ళారు. కొందరు బయటికి వచ్చారు.

కాసేపయ్యాక మరి కొందరు వెళ్లారు.

అలా వెళుతూ, వస్తూ ఉన్నారు...

కాసేపయ్యాక....

మహిళలందరూ పసుపుపచ్చ రంగు చీరలు ధరించి తలల పై బోనాలు పెట్టుకొని బయటికి వచ్చారు. అందరూ అదే హాల్ లో గుండ్రంగా తిరుగుతూ డాన్స్ చేయసాగారు.

ఓలే కళ్ళు నులుముకొని చూసాడు.

వాళ్ళలో సౌమ్య ఎవరో అతనికి అర్థం కాలేదు. డాన్స్ చేసినప్పుడు, సౌమ్య ఆ నాట్యా నికి తగినట్లుగా మేకప్ వేసుకొని ఉంది.

ఇప్పుడు ఆ మేకప్ లేదు. నాట్యకారిణికి మేకప్ వేసినప్పుడు... మేకప్ తీసినప్పుడు మొహంలో చాలా తేడా కనిపిస్తుందని ఓలేకు తెలీదు. ఆ లేడీస్‌లో, సౌమ్య ఎవరో అర్థం కాలేదు. వేదిక మీదికి పిలిచినప్పుడు తెలుగులో అనౌన్స్ చేయడంతో... సౌమ్య పేరు అతనికి తెలీదు.

ఎవరినైనా అడుగుదామా అనుకున్నాడు. కానీ తాను కిడ్నాప్ చేసి తీసుకెళ్ళాక, పోలీసులు ఎలాగూ అక్కడున్న వాళ్ళను ఆరాలు తీస్తారు. అప్పుడెవరైనా, తన డిస్క్రిప్షన్ ఇస్తే కష్టం. ఎలా కనుక్కోవాలో అర్థం కాలేదు.


దాదాపు అమె ఒడ్డూపొడుగు ఉన్న అమ్మా యిల వంక చూడసాగాడు.


బోనాల డాన్స్ అయిపోయింది.

సౌమ్య, చందు రామంలు ఉన్న చోటికి వచ్చింది.

"హాయ్ సౌమ్య! నువ్వసలు డాన్స్ చేస్తావని నేను అనుకోలేదు." అన్నాడు చందు.

"ఎలా ఉంది నా డాన్స్?" అడిగింది సౌమ్య.






"డ...డాన్సా! ఆ...ఆ...అద్భుతం! చాలా బాగుంది!" అన్నాడు చందు.

"నీకు అబద్ధం చెప్పడం రాదని అర్ధ మయ్యింది." అంది సౌమ్య నవ్వుతూ.

"...."

"నేను డాన్స్ చేస్తున్నప్పుడు, నువ్వు ఆ వాలంటీర్‌తో ఏదో మాట్లాడుతూ ఉండడం చూసాను. నువ్వు నా డాన్స్ చూడలేదు కదూ?" అంది.

చందు, అవునన్నట్లు తలూపాడు.

"ఫరవాలేదు లే! వచ్చే నెల ఇంకో ప్రోగ్రాం ఉంది. చూద్దువుగానీ..." అంది.

"ఇదొక్కటేనా? ఇంకేమైనా డాన్స్ ఉందా నీది?" అడిగాడు రామం.

"ఇంకేం లేవు. తినేసి, వెళ్ళిపోవడమే! ఇది లోపల పెట్టి వస్తాను!" అంది సౌమ్య తన చేతుల్లో ఉన్న బిందెను చూపిస్తూ.

"డిన్నర్ ఎప్పుడు పెడతారు? తినేస్తే, ఇక వెళ్ళిపోవచ్చు." అన్నాడు చందు.

"రేయ్! నీ సౌమ్య డాన్స్ అయిపోతే సరి పోయిందా?... నా పెళ్ళాం డాన్స్ కూడా ఉందిరా! నన్ను చూడనివ్వవా?"అన్నాడు రామం కూర్చుంటూ.

వేదిక మీదికి ప్రెసిడెంట్ రాఘవరావు వచ్చి, అందరి బుర్రలు పీక్కు తినే కార్యక్రమం అయి పోయాక...ఒక మధ్యవయస్కుడు, ఒక పిల్లాడు వచ్చి, ఇంకో స్కిట్ చేయసాగారు.

పెద్దాయన-నువ్వు పెద్దయ్యాక ఏం చేస్తావ్?

పిల్లాడు- పెళ్లి చేసుకుంటా!

పెద్దాయన- అది కాదురా...పెద్దయ్యాక ఏమవుతావ్ అని అడుగుతున్నా?

పిల్లాడు- పెళ్ళి కొడుకును అవుతాను.

పెద్దాయన -అది కాదహే... పెద్దయ్యాక ఏం సాధిస్తావ్?

పిల్లాడు- పెళ్ళి కూతుర్ని సాధిస్తాను!

పెద్దాయన-అబ్బబ్బ!... పెద్దయ్యాక... మీ అమ్మానాన్నల కోసం ఏం తెస్తావ్?

పిల్లాడు- కోడలిని తెస్తా!

పెద్దాయన-ఒరే దొంగవెధవ! మీ నాన్న నీ నుండి ఏం కోరుకుంటున్నాడు?

పిల్లాడు- మనవడిని!

పెద్దాయన -ఓ గాడ్! ఇంతకూ నీ లక్ష్యం ఏంట్రా?


పిల్లాడు- మేమిద్దరు...మాకిద్దరు.


పెద్దాయన తలబాదుకోసాగాడు.

అందరూ చప్పట్లు కొట్టారు.


సౌమ్య వచ్చి చందు పక్కన కూర్చుంది.

వీళ్ళ పక్క టేబుల్ దగ్గరే ఓలే కూర్చొని ఉన్నాడు గానీ అతడు సౌమ్యను గుర్తుపట్ట లేక... హాల్‌లో ఉన్న స్త్రీలందరినీ పరికించి చూస్తున్నాడు. **(సశేషం)**




చిత్రహాసం
పోయిన సంవత్సరం ఇదే రోజు "మీ సినిమా రిలీజ్ అయి అట్టర్ ఫ్లాప్ అయింది.. గుర్తుందా డైరెక్టర్ జీ!
సినిమా డైరెక్టర్
గాంధీ
మీరు గొప్ప కథలు రాస్తారని కాదు.. ఎలాంటి చెత్త కథనైనా ప్రొడ్యూసర్లను, హీరోలను ఒప్పిస్తారు- అందుకే మీరంటే నాకు గౌరవం!
సినీ రచయిత
గాంధీ
అలా తీస్తా.. ఇలా తీస్తా అని గొప్పలు చెప్పుకుని మీ ప్రొడ్యూసర్లని మోసం చేయగలవేమోగానీ, నన్ను మోసం చేయలేవు! గుర్తుపెట్టుకో!!
ఫిల్మ్ డైరెక్టర్
సినిమా బడ్జెట్!
గాంధీ
ఆ సినిమాలో నటించానని అందరితో చెప్పుకుని సంబరపడిపోకు.. లెంగ్త్ ఎక్కువయ్యిందని నీ సీన్స్ తొలగిస్తారేమో.. ఎందుకైనా మంచిది ఆ సినిమా రిలీజ్ అయ్యేవరకు ఆగు!
గాంధీ

# కరోనా కాలంలో కాలక్షేపం కోసం
# కమెడియన్‌తో కామెడీ కబుర్లు






**ఎడిటర్ ఫన్ ప్రశ్నలకు-**
**సుదర్శనమ్ పంచ్ సమాధానాలు**

*Cartoons: Nandu*

✦ కరోనా కాలంలో కాలక్షేపం కోసం కమెడియన్‌తో కామెడీ కబుర్లు- శీర్షికతో మీతో ఇష్టాగోష్ఠి ఇంటర్వ్యూ చేద్దామనుకుంటున్నాం... ఏమంటారు?

**ఇదేమిటండీ బాబూ... అసలే 'క' గుణింతం పేరెత్తితే వణుకొస్తోంది... ఈ ఏడాదంతా దాంతోనే గడుస్తోంది... కరోనా, కోవిడ్, కర్ఫ్యూ, క్వారంటైన్, కంటైన్మెంట్, కాఫ్, కోల్డ్...ఇలా! మళ్ళీ మీరిప్పుడొచ్చి శీర్షిక పేరు 'క' గుణింతంతో పెట్టారు... కాకపోతే ఆ కరోనాకి ఈ కామెడీ విరుగుడు లేండి... కానివ్వండి!**



✦ ఈ కరోనా టైంలో ఇంట్లో మీ యాక్టివిటీస్?

**వాష్‌రూమ్‌కి వెళ్ళటం... వచ్చి సోఫాలో కూచోవటం! స్టాపుల్లేని రైలెక్కి... లాక్ అయిపోయిన బోగీలో కూర్చున్నట్టు గడపటం! (యాక్టివిటీ'స్'... మళ్ళీ బహువచనం ఒకటి... మీకు బలే కామెడీగా ఉంది సార్!)**


✦ 'మాస్క్' నిబంధన కచ్చితంగా పాటించేలా పబ్లిక్కి బాగా తెలియ చెప్పాలంటారా?



**ఊర్కోండిసార్!... ఏంటి సార్ తెలియ జెప్పేది?... సబ్బురంగా... సారీ సుబ్బరంగా ఎడాపెడా పాటిస్తుంటేనూ?!... మొన్నా మధ్యన నేను అప్పు చేసిన ఆసామి ముసుగులాంటి మాస్క్ వేసుకొచ్చి నాదగ్గర అప్పు వసూలు చేసుకుపోయాడు టింగురంగామని (వాడిపేరు రంగరాజులెండి)! (అసలే దగ్గుతున్నాడని ఆలస్యం చేయకుండా ఠపీమని ఇచ్చి పంపేసా!)... ఇంతకీ వాడు, వాడు కాదు... ఇంకెవడో! నేనెవర్తో చెప్పుకోవాలి?**

✦ మీరు షూటింగ్‌కి వెళ్ళి ఇంటికొచ్చాక... ఏమేం జాగ్రత్తలు ఫాలో అవుతున్నారు?

**నేను ఫాలో అవక్కర్లేదు... వాళ్ళే చేయిస్తున్నారు నా చేత... సాక్సు, క్లోత్సు, గ్లౌవ్స్ ఉతికించేయటం... వేళ్ళు, గోళ్ళూ శానిటైజర్స్‌తో కడిగేస్కోవటం, డెట్టాల్ స్నానం చేయటం... లెమన్, జింజర్, పెప్పర్, సాల్ట్, మసాలా వగైరా నీళ్ళలో వేసి మరిగించి (ఇదేదో ఫుడ్ రెసిపీ అనుకోకండి) పుక్కిలించడం... అన్నీ, ఏదీ వదలకుండా చే(వా)యిస్తున్నారు... ఒక్క వాషింగ్‌మెషిన్‌లో వేసి తిప్పడం తప్పు!**



✦ కరోనా ఈ సమయంలో జనాలకి ఏమైనా మెసేజ్ ఇచ్చిందంటారా?

**జనానికి 'స్వేచ్ఛ' విలువ తెలిసింది... నాకు కూరలబండివాడి మీద జెలసీ కలిగింది.**

✦ ఈ కరోనా రిపోర్టులు... పాజిటివ్‌లు వింటుంటే ఏమనిపిస్తోంది?

**‘పాజిటివ్’ అనే పదం ఇంత నెగెటివా?... అనిపిస్తోంది! ఎవరైనా ‘పాజిటివ్‌గా ఆలోచించండి సార్’ అన్నా ఉలిక్కి పడాల్సొస్తుంది.**



✦ షూటింగ్‌లు, సంపాదనల సంగతేంటీ?

**సోపులు తప్ప ‘బైస్కోప్’ల్లేవు... ఇంటికామ్(పని) తప్ప ఇన్‌కమ్ లేదు! చేతులు రుద్దీ రుద్దీ ‘రేఖలు’ అరిగి చెరిగిపోయాయి! సంపాదన రేఖ’కి రూపు రేఖలు ఏమైనా మిగిలాయేమో... ఎవడైనా పామిస్ట్‌కి (తెలుసున్నోడు ఉంటే చెప్పండి) చూపించుకోవాలి!**

✦ బంధువులు, అతిథులు, అని కూడా చూడకుండా ఈ టైంలో ఇంటికి రావొద్దనీ నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారు... మీరేమంటారు?

**మొహమాటానికి పోతే... ‘కరోనా’ వస్తది! మనం బతికి ఉంటేనే కదా... మనకి బంధువులుండేది! ‘అతిథి దేవోభవ’ అంటే... అతిథిని రమ్మని పిలిచి, పిలిచినవాడు దేవుడి దగ్గరకు పోవటం కాదు మహానుభావా!!**

✦ ఈ టైంలో వ్యక్తిగతంగా మీరు సాధించిందేమైనా ఉందా?

**ఆవిడ సాధించకుండా... ఆవిడ నోటికి ‘మాస్క్’ నేనే కట్టా(వేసా)! ఇంతకన్నా ఎచీవ్‌మెంట్ ఏముంటుందీ?**





✦ ఆడవాళ్ళకి మేచింగ్ మాస్క్‌లు తయారు చేస్తున్నారని విన్నా!?

**అదేంటండీ బాబూ అవేవో నేనే తయరు చేస్తున్నట్లు అడిగారు?! పోన్లెద్దురూ పాపం... వాళ్ళు ముచ్చటగా షాపింగ్‌లకి తిరిగి మూణ్ణెల్లు అయింది... మూడు నైటీలతో గడిపేసారు... డే అండ్ నైట్! (ఏ మేచింగ్‌లైనా మళ్ళీ వాటి మీదికేగా!)**

✦ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడటానికి... ద్రవ్య చలామణి కోసం వైన్‌షాపులు తెరిచారు కదా?... మీ దగ్గర ఇలాంటి ఐడియాలు ఏమైనా ఉన్నాయా?

**ద్రవ్య చలామణి అంటే... ద్రవం’ చలా‘మనీ’ అని వాళ్ళకి బాగా తెలుసు సామీ! లేడీస్‌కి కూడా తెరవాలన్నది నా ఐడియా! నేననేది ‘బ్యూటీపార్లర్లు సారూ! మూణ్ణెళ్ళుగా మేకప్పులూ, టచప్‌లూ, ఫేస్‌లిఫ్ట్‌లూ, పేషియల్స్, కాస్మెటిక్స్, కాకరకాయలు గట్రా లేక... రూపురేఖలు మారిపోయి ఆనవాలుకి(మొగుళ్ళకి కూడా) దొరక్కుండా తయారయిన ఆడలేడీస్ ఎగబడతారు! దాంతో ఎగబాకుతుంది...సెన్సెక్స్!!**



✦ కరోనాని ముందుగా జోతిష్కులు ఎవరూ ప్రెడిక్ట్ చేయలేదు... మీ కామెంట్?

**కొందరు ‘జ్ఞానులు’ ముందుగానే తెల్సుకున్నారు... ‘నిత్యం ఆనందంగా’ ఉండే జ్ఞాని ఒహాయన తన ‘ఇంద్రియ’ దృష్టితో...సారీ అతీంద్రీయ శక్తితో తెల్సుకుని...భక్తురాళ్ళతో సహా ఆరునెలల కిందటే ఓ దీవికి ఐసోలేషన్(సెలబ్రేషన్)కి వెళ్ళాడు! (సొరగానికి వీసా ఇస్తానన్నా మనం విన్లేదు... వెర్రివాజెమ్మలం!!)**

✦ లాక్‌డౌన్ ఎత్తేసాక ఫ్రెండ్స్‌ని కలిసారా?

**ఓ మార్వాడి ఫ్రెండ్ ఇంటికెళ్ళా... వాళ్ళావిడ వాళ్ళాయనతో మాటి మాటికి... ‘ఏ కరోనా... ఓ కరోనా...’ అంటోంది! దాంతో పిచ్చ ఫియరొచ్చి... పారిపోయి ఇంటికొచ్చేసా!**



✦ ఈ సమయంలో మీరిచ్చే సలహా?

**సలహాలంటే విరక్తి వచ్చి ‘ఇన్ఫర్మేషన్ ఫోబియా’, న్యూస్‌మేనియా’ లాంటివి ఏవో పట్టుకున్నాయి సార్! ఇప్పుడిక సలహాల్లేవ్! ప్రార్థనలే... ‘హే భగవాన్ రక్షా కరోనా!’ అని! (అంటే కరోనాని రక్షించమని కాదు... కరోనా నుండి రక్షించమని!!)**

హాస్యానందం



# వాహిక

మేడా మస్తాన్ రెడ్డి- 9676040165

**తల మీది పెంకును తొలగించి మరీ నా మెదడును చెంచాతో ఐస్‌క్రీం మాదిరి తింటున్నాడు ఆ వృద్ధుడు. ఆయనకు డబ్బై సంవత్సరాల వయస్సు ఉంటుంది. మరో పది సంవత్సరాల మోతాదులో దీనత్వం కూడా కలగలిసి ఉండటంతో మరింత వృద్ధాప్యం ఆయన మీద దాడి చేసింది. పేరు మాత్రం శోభన్‌బాబు. భార్య పేరు వాణిశ్రీ కాదు. వెంకటలక్ష్మి.**

రోడ్డుమీద నన్ను అరగంట క్రితమే దొరక పుచ్చుకున్నాడు శోభన్‌బాబు.

నాదీ, నా శ్రీమతిదీ వైద్య పరీక్షల దర్యాప్తు పని మీద విశాఖ మెడికల్ సెంటర్‌కు వచ్చి ఆయన కంట్లో పడిపోయాను.

అక్కడికి దగ్గర్లోనే ఉన్న ఆస్పత్రిలో తన భార్యను చేర్పించి వైద్యం చేయిస్తున్నాడు శోభన్‌బాబు.

ఆయన భార్యకు శ్వాసకోశ సమస్య ఉన్న దట. ఆ సమస్యకు వైద్యం చేసే క్రమంలో మూత్రపిండాల సమస్య బైట పడిందట... మూత్రపిండాల పై భాగంలో సిస్టులు ఏర్పడ్డా యట. వాటిని కూడా తొలగించాలంటే ఔషధాలు ఎంతవరకు పని చేస్తాయో చూసి అవసరమైతే సిస్టులను ఆపరేషన్ చేసి తొలగి స్తారట.

"ఔషధాలతోనే సిస్టులు కరిగిపోతాయి. మా బంధువుల్లో ఒకరికి ఇలాగే జరిగింది. కంగారు పడకండి" ధైర్యం చెప్పాను.

శోభన్‌బాబులో ఒక సుగుణం ఉంది.


ఎదుటివాడి అభిప్రాయం ఏమిటో సూచన ప్రాయంగా కూడా ఆయన వినిపించుకోడు.

"తగ్గకపోతే కేన్సర్‌లోకి దింపితేనో!" అడి గాడు ఆయన.

తెల్లబోయాను.

ఈసారి కేన్సర్ గురించి చర్చిస్తూ గరిటెడు ఐస్‌క్రీం తిన్నాడాయన. అతడు ఏ శాఖవాడో తెలియదు. నా బుర్రను ఇష్టంగా తింటున్నాడు కాబట్టి శాకాహారి మాత్రం అయి ఉండడు.

"ఇటువంటి అనుమానాలు మీకెందుకు కలుగుతాయి?..." గుటకలు మింగి మరీ అడిగాను.




"మరో డాక్టరుగారి అభిప్రాయాన్ని కూడా తీసుకోవాలనుకుంటున్నాను..." యోగ సమా ధిలో ఉన్నట్టు మాట్లాడుతున్నాడు శోభన్‌బాబు.

ఆ సమాధిలోకి చేరి మాట్లాడితే ఆయన తన నిర్ణయాన్ని బలంగా తీసుకున్నట్టే లెక్క.

అంతే. నాకు వీడ్కోలు చెప్పి తన స్కూటీ మీద బాణం లాగా దూసుకుపోయాడాయన.

ఈసారి మాత్రం ఆయన పెద్ద ముళ్ల డొంక లో దూరిపోయినట్టే. నిప్పుతో చెలగాటమాడు తున్నట్టు ప్రస్తుత వైద్య ప్రపంచంతో ఆయన చెలగాట మాడుతున్నాడు.

పిల్లల కోడి మాదిరి కేన్సర్ క్రిమి ఎలాగైతే వృద్ధి చెందుతుందో, కేన్సర్‌ని నాశనం చెయ్యా లనుకున్న వైద్య ప్రక్రియ కూడా అలాగే తీగెలు తీగెలుగా పాదులు పాదులుగా వ్యాపించి పోతుంది. అసలు జబ్బుదారి ఒక ముళ్లబాట ప్రయాణమైతే, చికిత్స అందించే వైద్యులు మరింత ముళ్లకంపల్లా తయారయ్యారు. రోగి ఆర్థిక స్థితినిగానీ, వయస్సునుగానీ, శరీరం తట్టుకునే శక్తినిగానీ ఎంతమాత్రం పరిగణన లోకి వారు తీసుకోవడంలేదు. మా అమ్మగారి అనారోగ్య విషయంలో ఇది నాకు అనుభవైక వేద్యమే!

శోభన్‌బాబు భార్య పరిస్థితి కూడా అంతే అయ్యింది.

"సిస్టు ముక్కను బొంబాయి పంపాలి" అన్నా డొక భిషగ్వరుడు.

శోభన్‌బాబు యథావిధిగా రెండో అభిప్రా యానికి వెళ్లాడు. అదిగో, ఆ క్రమంలోనే భార్యకు యాంజియోగ్రామ్ చేయించాడు ఆ రెండో అభిప్రాయవేత్త.

"గుండెలో రక్తప్రసరణ ఇబ్బందిగా ఉంది. స్టెంట్ వేయవలసిరావచ్చు" అన్నాడు ఆ మేధావి.

ఇదంతా కూడా పదిహేను రోజుల్లో నడిచిన చరిత్ర.

ఇప్పుడు నేను గుర్తుకొచ్చినట్టున్నాను. మా ఇంటికి పరుగెత్తుకువచ్చాడు శోభన్‌బాబు.

"మూత్రపిండం బాధ నుండి కేన్సర్ బాధ నుండి ఇప్పుడు గుండెకు చేరిందా సమస్యా?" అడిగాను అమాయకంగా.

అలవాటుకొద్దీ నా మాటను శోభన్‌బాబు

వినిపించుకోలేదు కాబట్టి సరిపోయింది. ఆయనకు ఒక తోడల్లుడు ఉన్నాడు. అతడి కొడుకు డాక్టర్. ఆయనను సంప్రదిస్తానని నాకు ఉప్పు అందించాడు శోభన్‌బాబు.

నా కెందుకు చెప్పడం?

చేసేది లేక తల ఊపాను. శ్వాసకోశ వ్యాధికి మొదట చికిత్స చేయవలసిందని ఆ డాక్టరు కొడుకు సలహా ఇచ్చాడు.

శ్వాసకోశ వ్యాధి గురించి ఆస్పత్రిలో చేరిన తన భార్య వద్దకు నన్ను తీసుకుపోయాడు శోభన్‌బాబు. చప్పున వైద్య పరీక్షలకు లోనై, అనేక హింసలకు గురై వెంకటలక్ష్మి ఒక్కసారిగా ఇరవయ్యి పాతిక సంవత్సరాల వయస్సును తన మీదికి తెచ్చుకుంది.

హీన స్వరంతో గొణిగింది ఆమె.

ఇక ఈ పరీక్షలు ఆపి, తనను ఇంటికి తీసుకుపోవలసినదిగా అభ్యర్థించింది.

శోభన్‌బాబు కూడా కళ్లనీళ్లు పెట్టుకున్నాడు.

ఐతే వైద్యచికిత్సను మధ్యలో విడిచిపెట్టడం ఎలా?

శోభన్‌బాబు భయపడినట్టే వైద్య బృందం తమ జాక్‌పాట్‌ను దూరం చేసుకోదల్చుకోలేదు. ఆయన విశ్రాంత ఛీఫ్ ఇంజనీర్ మరి.

"మీ శ్రీమతి ఊపిరితిత్తులలో నీరు చేరింది. ఆ నీటిని తొలగించాలి" అన్నాడు ఛీఫ్ సర్జన్.

ఇంకేం! ఊపిరితిత్తుల నుండి లేత ఎరుపు రంగులో ఉన్న నీటిని తీశారు వైద్య సిబ్బంది. వెంకట లక్ష్మికి కొత్తరకం చికిత్స ప్రారంభమయ్యింది.

"లాభంలేదు. ఈ ఎర్రనీటి గురించి రెండో అభిప్రాయం తప్పక తీసుకోవలసిందే!" శపథం పట్టాడు శోభన్‌బాబు.

ఇక నేనేం చెప్పాలి?

నన్ను వెంటపెట్టుకుని రెండో అభిప్రాయం ఇవ్వగల డాక్టరు వద్దకు తీసుకుపోయాడు శోభన్‌బాబు.

ఆ డాక్టరు మొహంలో నాకు కొంత అసహనం కన్పించింది. ఛాతీ వైద్యం చేయగలవారు, పిచ్చిని నయం చేయగలవారు పరిమితంగా ఉంటారు.

వాళ్లు కూడా ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఆసుపత్రులకే బందీలై ఉంటారు. అందువలన




రెండో అభిప్రాయం అదే ఆస్పత్రిలో లభించగలదు. తప్పిస్తే ఇంకెక్కడా లభించదు.

ఇక సందట్లో సడేమియాలాగ మూత్రపిండాల మీది సిస్టులో చిన్న ముక్కను కేన్సర్ రిపోర్టు కోసం బొంబాయి నగరానికి పంపించలసిందిగా వైద్యుడు సలహా ఇచ్చాడు. నిర్ధారించాడు కూడా.

ఊపిరితిత్తులలో దుర్నీరు తొలగించే క్రమంలో యాంజియోగ్రామ్ పరిశీలించిన రెండో అభిప్రాయవేత్త ఒక సలహా పారేశాడు.

శోభన్‌బాబు భార్యకు గుండెలో స్టెంట్ ఏర్పాటు చేయాలట.

"రెండో అభిప్రాయం ప్రకారం సమస్యలు ఉధృతం అవుతున్నాయే తప్ప పరిష్కారానికి నోచుకోవటంలేదు. ఎవరో ఒకరినే నమ్ముకోవడం ఉత్తమమేమో!" అన్నాను.

పండిపోయిన స్వామీజీ ఒక క్రొత్త శిష్యుడ్ని చూసినట్టు నన్ను చూశాడు శోభన్‌బాబు.


దరిమిలా రెండో అభిప్రాయానికి వైద్య రంగంలో ఉన్న విలువల గురించి నన్ను ఊదరగొట్టాడు.


పది పదిహేను చెంచాల మెదడును తినే ఉంటాడు శోభన్‌బాబు.


## ఆఫీస్ టూన్స్

nagisetty..






శోభన్‌బాబు రంధీలో నేను ఉండగా మా ఆవిడ నా మీద అప్రతిహత దాడి చేసింది. 'నేనంటే మీకు లెక్క లేదు. మన రిపోర్టులు పట్టుకు తిరుగుతున్నారు. వాటి సంగతేంటి? నేను తెమ్మన్న ఉల్లిగెడ్డలు తెచ్చారా?'

ఎటువంటి సంబంధిత రోగ లక్షణాలూ లేకుండానే మా ఇద్దరికీ థైరాయిడ్ పరీక్ష రాశారు. ఋతువు మారితే వచ్చే దగ్గూ, రొంప, దురదలు వంటి వాటికీ పదిహేను రకాల పరీక్షలు కూడా రాశారు. తిరిగి తిరిగి నాకు మతి పోయింది. అన్ని ప్రయోగశాలలూ తిరిగాను.

కేవలం 'లేదు' అని చెప్పడానికే రూ. 17,300 ల చొప్పున ఒక్కొక్క తలమీద ఖర్చయ్యింది. ఇక మందుల చీటీల పరంపరకు లెక్కే లేదు.

ఇదిలా ఉండగా ఉల్లిపాయల క్యూలు మొదలయ్యాయి. బైట నూట యాభై రూపాయలు. అక్కడ పాతిక రూపాయలు. కక్కుర్తికొద్దీ క్యూ కడితే పెద్ద వయస్సు అని కూడా చూడకుండా రద్దీలు కుమ్మేశాయి. తీరా దగ్గరకు వెళ్ళాక ఉల్లిపాయలు అయిపోయాయి.

ఈ క్రమంలోనే వైద్యరంగం తాలూకు మాయాబజార్ గురించి శోభన్‌బాబుకు వివరించాను. మన రోగాన్నిబట్టి వైద్య పరీక్ష కాదు. ఆ ప్రత్యేక డాక్టర్‌కు తనకు అనుబంధం ఉన్న ప్రయోగశాలలో అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలనుబట్టే మన రోగం. మన రోగానికి చికిత్స జరుగుతుంది.

ఏ కళనుందో మా ఆవిడ సానుకూలంగా స్పందించింది.

"ఇక మనం వైద్య పరీక్షలకు వెళ్లొద్దు. ఇటువంటి పరీక్షలు మూలంగానే మా అన్నయ్యగారి కోడలు బెంగతో మంచం పట్టింది-తనకు ఇన్ని రోగాలు న్నాయా... అని."

"బాగా గుర్తుచేశావు. మన ప్రాణం మీద ఉన్న ఆశ ఆ ప్రయోగశాలలకూ, వైద్యులకూ కాసుల వర్షం కురిపిస్తోంది."

మరో రోజున శోభన్‌బాబు పిడుగు మాదిరిగా ఊడిపడ్డాడు.

అతడి భార్యకు ఊపిరితిత్తుల దుర్నీరు తగ్గిందంటూ చెప్పాడట డాక్టరు. స్టెంట్లు విషయం ఏం చేశారు అని మరోసారి గుర్తుచేశాడట అతడు.

సిస్టు ముక్క బొంబాయి ప్రయాణమయ్యింది.

స్టెంట్లు సిద్ధమయ్యాయి.

అరవై ఐదేళ్ల వయస్సులో ఊపిరితిత్తుల వ్యాధికి కఠోరమైన చికిత్స స్వీకరించిన అనంతరం, శరీరానికి రంధ్రం పెట్టి మూత్రపిండాల మీది ముక్కను సేకరించిన క్రమంలో, శోభన్‌బాబు భార్య తన గుండెకు స్టెంట్లు వేయించుకోగల స్థితిలో, స్థిమితంలో ఉన్నదో లేదో తెలియదు. లేదా ఆమె శరీరానికి జవసత్వాలు చేకూరిన తర్వాత ముందుకు వెళ్లాలేమో!

"మనం ఒక గంటలో స్టెంట్ల విషయమై రెండో అభిప్రాయం తీసుకోవలసి ఉంది. దయచేసి మీరు రాగలరా?" అడిగాడు శోభన్‌బాబు.


తన భార్య ఆరోగ్యం పట్ల అవి శ్రద్ధాసక్తులా? ఆమె మీది ప్రేమానురాగాలా? తన ప్రేమను చాటుకోవడానికి ఆమె ఆరోగ్యాన్ని ఒక మార్గంగా ఎంచుకున్నాడా? నాకు అర్థం కావడంలేదు శోభన్‌బాబు.


ఏమైతేనేం, ఇవన్నీ నా దగ్గరే ఎందుకు చెబుతున్నాడు? భవ్య ప్రపంచానికి నా ద్వారా ఈ విషయాలు తెలియడానికి నన్ను అతడు ఒక వాహికగా ఎంచుకున్నాడన్న సంగతి అర్థమయ్యింది.


అదిగో! వీధిలో శోభన్‌బాబు ప్రత్యక్షమయ్యాడు. నేను బయలుదేరాలి.





# కార్టూన్లు



క్వారంటైన్
QURANTINE
FROM EARTH
MARS
sree


నా తో పాటు తీసుకు రాలేదని కోపం తో మా ఆవిడ ఆక్సిజన్ లో కారం కలిపింది గురూ.
హాచ్
హాచ్
విన్నకోట


సోప్ అరిగిపోతుందని కవర్ తియ్యకుండానే రుద్దుకుంటున్నారు అన్నయ్యా! అదేమిటని అడిగితే దాని సువాసనలు ఒంటిమీదికి వస్తాయిలే అంటున్నారు...
దాస్


ఉదకం సమర్పయామి! అని నీళ్ళు (ఆ విగ్రహం పై పోశారు... అది కాస్త ఇక్కడే కరిగి నిమజ్జనం అయింది... అయ్యో... దేవుడా!
Nath..


అమెరికా సంబంధం అని చేసుకున్నా... ఈ కరోనా వల్ల తిరిగి మీరు అమెరికా వెళ్ళేది ఏమైనా వుందా? లేకపోతే మావాళ్ళిచ్చిన 50 లక్షల కట్నం తిరిగిచ్చేయండి...


పెదఅకడనవ
ఇదేంటే వత్తులు లేకుండా రాసావు?
అమ్మా! దేవుడి దగ్గర నాలుగు వత్తులున్నాయి సరిపోతాయా?



## సోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక పురస్కారం-2020

# కార్టూన్ పోటీ ఫలితాలు



శ్రీసోమయాజుల శివరామయ్య, హైమవతి స్మారక కార్టూన్లపోటీ–2020లో పాల్గొన్న కార్టూనిస్టు మిత్రులకు, విజేతలకు నా ధన్యవాదములు మరియు అభినందనలు. నిరంతరాయంగా రెండో సంవత్సరంలోకి అడుగిడడం సంతోషం కలిగిస్తుంది.

ఈ సంవత్సరం మనం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితు లలో ఈ పోటీని నిర్వహిస్తున్నామంటే అది మా బాచిగారి ప్రోత్సాహమే!

ఈ సారి పోటీలో 80 ఎంట్రీలు, 176 కార్టూన్లు పంపి మన కార్టూనిస్టులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందాన్నిచ్చింది.

న్యాయ నిర్ణేతలుగా శ్రీబాచిగారు, శ్రీరాముగారు, శ్రీపద్మ దాస్‌గారు, నేను ఉండి విజేతలను ఎంపిక చేయడం జరి గింది. దానికి చాలా కష్టపడ వలసి వచ్చింది. ఎందుకంటే అందరూ మంచి మంచి కార్టూన్లు పంపారు.

ఈ సంవత్సరం నూతన మరియు యువ కార్టూనిస్టులు ముందుకు రావటం శుభసూచకం. వారిని తగిన రీతిలో ప్రోత్సహిస్తే రాబోవు రోజుల్లో మంచి కార్టూనిస్టులుగా ఎదుగుతారని చెప్పడానికి చాలా ఆనందంగా ఉంది.

క్రితం సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా ఒక కార్టూనిస్టుని సన్మానించడం జరుగుతుంది. అందుకుగానూ ఈసారి **శ్రీపైడి శ్రీనివాస్‌గారిని** ఎంపిక చేయడం జరిగింది. ఆయనకు నా అభినందనలు.


ఈసారి సభ నిర్వహించడానికి పరిస్థితులు అనుకూలించనందున విజేతలకు బహుమతులు వారికి వ్యక్తిగతంగా అందజేయబడతాయి.

ఇకపోతే ఈ పోటీలు నిర్వహించడం అంత తేలికైన విషయమేమి కాదు. అందునా అనుకున్న సమయానికి నిర్వహించడం, మొత్తం పనిభారాన్ని తన భుజస్కందాలపై వేసుకుని అన్ని సమస్యలు పరిష్క రించి విజేతలను నిర్ణయించడానికి తోడ్పడిన మిత్రులు శ్రీబాచి గురించి ఎంత రాసిన తక్కువే!


అలాగే హాస్యానందం రాముగారికి, బాచిగారికి, పద్మదాస్‌గారికి నా మనఃపూర్వక ధన్యవాదాలు. విజేతలకు అభినందనలు.

**–ఎస్.వి.రమణ.రిటైర్డ్ ఇంజనీర్, హైదరాబాద్**


### మొదటి బహుమతి రూ.2,500/–లు పొందిన కార్టూన్




### రెండవ బహుమతి రూ.1,500/–లు పొందిన కార్టూన్



**మూడవ బహుమతి రూ.1000/-లు పొందిన కార్టూన్**








**ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీపైడి శ్రీనివాస్‌గారికి సన్మానం**

**జ్యూరీ బహుమతులు పొందిన కార్టూన్లు-**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి**










# రచనకు లక్ష్యం ఉంటుంది గానీ... రచయితకు లక్ష్యం ఉండదు.

-కంఢ్లకుంట శరత్‌చంద్ర

**హాస్యానందంతో మొదటి నుండి ప్రయాణం సాగిస్తున్న రచయిత... హాస్యానందం ఏ ప్రత్యేక సంచిక వేసిన అందులో బిట్స్ రూపంలో నవ్వులు కురిపించే రచయిత... ఉగాది వచ్చిందంటే గ్రహాల గమనాలను నవ్వులతో అద్ది హాస్యానందం పాఠకులను నవ్వుల నదిలో ఓలలాడించే రచయిత... మన కుండ్లకుంట శరత్ చంద్రగారు... కండ్లకుంట శరత్ చంద్రగారి పుట్టినరోజు (ఆగష్టు,30) సందర్భంగా ఆయన మనసులో మాట ఆయన మాటల్లోనే తెలుసుకుందాం!**

✦ **ఇంటర్వ్యూ చేసుకోవచ్చా?**

కోవచ్చు

✦ **నమస్తే**

నమస్తే. ఇహ చెప్పండి.

✦ **మీరే చెప్పాలి. లాక్ డౌన్ లో ఏం చేస్తున్నారు?**

కవి సమ్మేళంలో కొత్త-కవి చెప్పినట్లు చెప్పనా!... కడిగా..తుడిచా. తుడిచి కడిగా. కడిగి తుడిచా. తుడుస్తూ కడిగా..కడుగుతూ తుడిచా. తుడిచి తుడిచి కడిగా.. కడిగి కడిగి తుడిచా. తుడుస్తూ కడిగా.. కడుగుతూ తుడిచా!

✦ **సీరియస్‌గా అడుగుతున్నాం.లాక్ డౌన్ లో ఏం చేసారు?**

ఒక ఆసనం వేయడం నేర్చుకొని,దాన్ని అభ్యాసం చేసాను.

✦ **మా పాఠకులకు కూడా చెప్తారా?**

తప్పకుండా. చరవాణి ముక్తాసనం అని ఓ ఆసనం... రోజూ కాసేపు, సెల్‌ఫోన్‌ను తీసి అల్మైరాలో పాతిపెట్టి, టివి ఆఫ్ చేసి... ఇంట్లో వాకింగ్ చేయడం.

✦ **మీ దినచర్యలో మర్చిపోకుండా చేసేది?**

ఇతిహాసాలు, పురాణాలు, భగవద్గీత..వీటిలో ఏదైనా సరే రోజూ కాసేపు చదువుతాను. కుదరని పక్షంలో కనీసం ఒక్క భగవద్గీత శ్లోకం ఐనా చదువుతాను.

✦ **రచయిత అవ్వాలని ఎందుకు అనిపించింది?**

అనిపిస్తే అవరు. అయ్యాక అయ్యామని తెలుస్తుంది.

✦ **రాయడం ఎప్పుడు మొదలెట్టారు?**

5వ తరగతి లో పిల్లల కథలు రాశాను.ఎలా,ఎవరికి పంపాలో తెలీదు.ఆ కథలను స్నేహితులకు, కజిన్స్‌కు చెబుతుండేవాడిని. ఏదైన ఫంక్షన్ ఉంటే నా వయసు పిల్లలందరూ నా చుట్టూ మూగేవారు. అలా మూగడం... ఉదయం ఐతే భక్తి కథ, మధ్యాహ్నం ఐతే జానపద కథ, సాయంత్రం ఐతే పాముల కథలు... దొంగల కథలు, రాత్రి ఐతే హర్రర్ కథలు చెప్పేవాడిని. అన్ని కథల్లోనూ సందర్భాన్ని బట్టి కామెడీని కలిపేవాడిని.


✦ **అచ్చులో పేరు ఎప్పుడు చూసుకున్నారు?**


డిగ్రీ చదువుతున్నప్పుడు 'దక్కన్ క్రానికల్' పేపర్‌కు The Moon అని ఆంగ్ల కవిత రాసి పంపాను.అదే అచ్చులో మొదటిది. తెలుగు లో ఆంధ్రప్రభ లో 'ఆత్మహత్య అనే యమాసీరియస్సాతి సీరియస్ కథ తో మొదలయ్యింది.

✦ **అచ్చులో మొదటిసారి పేరు చూసుకున్నాక, ఎలా అనిపించింది?**

గిచ్చుకున్నాను... నిజమా కాదా అని. ఆదివారం ఓ లైబ్రరీలో కూర్చొని, అక్కడ ఉన్న పేపర్లు.. మ్యాగజైన్లు తీసుకొని తిరగేస్తున్నాను. అకస్మాత్తుగా ఒక పేజీలో రెండువాక్యాలు చదివి,పేజీలు తిప్పేసి తర్వాతి పేజీల్లోకి వెళ్ళిపోయాను. ఐతే, ఆ వాక్యాలు ఎక్కడో చదివినట్లుందే... అని మెదడులో ఒక లైట్ వెలిగింది. ఓరి నాయనోయ్... అవి నేను రాసిన వాక్యాలే కదా! అని ఇంకో లైట్ వెలిగింది. వెంటనే పేజీలు మళ్ళీ వెనక్కి తిప్పి చూస్తే..నా కథే! ఇక అప్పుడు, నేను భూమిపై















లేను. రచయిత మాత్రమే అనుభవించగలిగే అనుభూతి అది.

**✦ మరి కామెడీ?**

హాసం పత్రిక లో-'మేరీజాన్ అందే కీ అందే' కథతో మొదలయ్యింది. హాస్యానందంలో వచ్చిన నా మొదటి కథ... హాస్యకథల్లో నేను రాసిన నా రెండో కథ.

**✦ హాస్యానందం మీకు ఎప్పటి నుండి తెలుసు?**

అది పుట్టినప్పటి నుండి. దాదాపు 18 ఏళ్ళ క్రితం... విద్యార్థిని. ఓరోజు కాచిగూడలోని 'శ్యాం బాబా మందిర్' దేవాలయం నుండి బయటికొస్తుంటే అక్కడే ఓ పత్రికలమ్మే షాపులో, హేమాహేమీ పత్రికల మధ్యలో ఓ కొత్త పత్రిక కనిపించింది. ఆ పత్రిక పేరులో 'హాస్య' అనే పదం..'కొను..కొను..' అని ఊరించింది. కొని రైలెక్కాను. చదివాను. ప్రతి పేజీ అద్భుతం. కార్టూన్లు అమోఘం. ఇంటికి వెళ్ళాక మా ఇంట్లో నా ఇద్దరు చెల్లెళ్ళు, మా అమ్మ హాస్యానందం చదివేసారు. ఐతే, అన్ని పత్రికల మధ్యలో ఈ కొత్త పత్రికను అంత దూరం నుండి నా కళ్ళు ఎలా పట్టుకోగలిగా యన్నది నాకు అర్థం కాలేదు. 'ఈ పత్రిక డిజైనింగ్‌లోనే ఏదో కొత్తదనం ఉంది... అదే కారణం.' అన్నారు మా అమ్మగారు. ఆమె, ఎం.ఏ తెలుగు సాహిత్యం చదివారు. స్కూల్ టీచర్‌గా పనిచేసేవారు. నిరంతరం పుస్తకాలు, మ్యాగజైన్లు చదువుతుంటారు.

**✦ హాస్యానందం కు ఎప్పటి నుండి రాస్తున్నారు?**

అదే రోజు రాత్రి,'వంకాయోపాఖ్యానం'అని కథ రాసి పంపాను.రెండు నెలలు అయ్యింది. ఈ రెండు నెలల్లో మార్కెట్లో హాస్యానందం కనిపించలేదు. వెంటనే, "నా కథ ప్రచురించక పోతే, దయచేసి వెనక్కి పంపండి." అని స్టాంప్స్ పంపుతూ... హాస్యానందంకు ఓ ఉత్తరం రాసాను. వారం రోజుల్లో ఇంటికి హాస్యానందం పుస్తకం, దానితో పాటు-'పోయిన నెలే మీ కథ ప్రచురించాం.' అన్న జవాబు వచ్చాయి.

వంకాయకూర తింటున్నప్పుడల్లా ఈ సంఘటన మా ఇంట్లో గుర్తు చేసుకుంటూ ఉంటాం. ఆ తర్వాత హాస్యానందంకు చాలా కథలు రాసాను. శీర్షికలు రాసాను. పజిల్స్ రాసాను. సింగిల్ లైన్ పంచులు రాసాను. హాస్యచంద్ర-001 అని సీరియల్ రాసాను. ఇప్పుడు ఇందు-చందు నవ్వుల విందు సీరియల్ రాస్తున్నాను. దాదాపు ప్రతి పండుగకు ఏదో ఒక స్పెషల్ హాస్య కథ గానీ, శీర్షిక గానీ రాస్తూ వచ్చాను. ఏదైనా హాస్య ప్రయోగం చేయాలనుకుంటే... హాస్యానందం అద్భుతమైన వేదిక.

**✦ ఎలాంటి రచనలు చేస్తుంటారో మాకు తెలుసు. పాఠకుల కోసం చెప్పండి.**

నా రచనలు మూడు రకాలుగా విభజిస్తాను. ఒకటి- తర్కము,భావోద్వేగాలతో కూడిన సీరియస్ రచనలు. రెండు-సరదాగా సాగిపోయే హాస్యం. మూడు-భక్తి-జ్ఞాన-వైరాగ్యాలతో కూడిన ఆధ్యాత్మిక రచనలు.

**✦ సీరియస్ రచనలు-కామెడీ రచనలు చేయడం ఎలా సాధ్యం అవుతోంది?**

ఇదే నా గురించి నాకు అర్థం కాని విషయం.

**✦ నిత్యజీవితంలో మీరు, కామెడీ రకమా, గంభీరమా?**

కొందరితో కామెడీ, చాలామందితో గంభీరం. లేదంటే హాస్యం యొక్క అసలు విలువ తెలీదు.

**✦ ఇప్పటి వరకు ఏమేం రాశారు?ఎన్ని రాశారు?**

వివిధ వార,మాస,పక్ష పత్రికలకు కలిపి దాదాపు 150 కి పైగా కథలు రాసాను. స్వాతిలో 'ప్రక్షాళన', ఆంధ్రభూమిలో 'ప్రజ్వలన,' తెలుగువన్‌లో 'అందరూ మేధావులే', హాస్యానందంలో 'హాస్యచంద్ర-001' అనే నాలుగు నవలలు సీరియళ్లుగా వచ్చాయి. 'ప్రక్షాళన', 'ప్రజ్వలన," నవలలను ఎమ్మెస్కో వారు పబ్లిష్ చేసారు.

'కుంభకర్ణ అసలు నిద్రే పోడు' అనే నా హాస్య కథల సంకలనం విశాలాంధ్ర వారు పబ్లిష్ చేసారు. కొన్ని కామెడీ స్కిట్స్ రాసి, షార్ట్ ఫిలింస్‌గా డైరెక్ట్ చేసాను. పత్రికలకు ఆధ్యాత్మిక వ్యాసాలు,నా ఫేస్‌బుక్‌పేజీలో రాజకీయ-సామాజిక వ్యాసాలు రాసాను.

**✦ ఇంకేమైనా ప్రయోగాలు చేసారా?**

చేసాను. మచ్చుకొకటి చెప్తాను. అమెరికా నుండి వచ్చే ఆన్‌లైన్ పత్రిక 'కౌముది'కి నేను రాసిన కథల్లో, ఓ కథ పేరు 'మల్లాది వెంకట కృష్ణమూర్తి". వెరైటీ కథ.

**✦ రచనా వ్యాసంగం లో మీరు మర్చిపోలేను అనుభూతులు?**

కాలేజీలో ఉన్నప్పుడు, స్వాతివారు నిర్వహించిన '16 వారాల సీరియల్ పోటీ' లో



25,000 బహుమతి రావడం. స్వాతి పత్రిక కోసం నేను రాసిన 'అశాంతిచక్రం' అనే కథకు బాపుగారు రెండుపేజీల నిండుగా బొమ్మ వేయడం, ఆల్‌ఇండియా రేడియోలో నేను రాసిన 'రిటైర్మెంట్' నాటికను సీనియర్ కళాకారులు ప్రదర్శించడం, 'సునామీ సంఘర్షణ' అనే కథకు బహుమతి ఇచ్చి, తిరుపతిలో, పులికంటి కృష్ణారెడ్డిగారు సన్మానించడం... అమెరికాలోని అమేజింగ్ కిడ్స్ మ్యాగజైన్‌కు ఇంగ్లీష్‌లో కథ రాయడం,ఇలా బోలెడున్నాయి.

**✦ ఎప్పుడైనా మీ కథలు తిరిగొస్తే బాధ పడ్డారా?**

పడలేదని చెబితే నేను అబద్ధం చెప్పినట్లే. ఐతే..అలా తిరిగొచ్చిన కథలను, ఓ పక్కన పెట్టి కొన్ని నెలలు అయ్యాక మళ్ళీ చదువుతాను. అప్పటికీ లోపాలు కనిపించకపోతే మళ్ళీ ప్రయత్నిస్తాను.

**✦ హాస్యానందంలో మీకు నచ్చేది?**

రంగురంగుల పూలను అత్యంత బలంగా గుచ్చడానికి బయటికి కనిపించని, అత్యంత బలమైన దారం లోపల దాగి ఉంటుంది. హాస్యానందంకు కథలు, సీరియళ్ళు, కార్టూన్లు ఆ పూలలాంటివి ఐతే...పత్రిక డిజైన్&లే-అవుట్ దారం లాంటిది. చూడగానే ఏదో కొత్తదనం ఉంటుంది.

**✦ హాస్యానందంలో మీకు నచ్చనిది?**

హాస్యానందంలాంటి మంచి పత్రిక ఈ రోజుల్లో ఇన్నేళ్ళు అప్రతిహతంగా కొనసాగడం గొప్ప విషయం. దాన్ని మెచ్చుకోవాలి తప్ప... కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు... అది నచ్చదు, ఇది నచ్చదు అంటూ, లేని లోపాలను వెతుకుతుంటే హాస్యరసాస్వాదన చేయలేమన్నది నా అభిప్రాయం.

**✦ మీ దృష్టిలో లో ఏది ఉత్తమమైన కార్టూన్?**

డైలాగ్, బొమ్మా, రెండూ కలిపి చూస్తే నవ్వురావాలి.అది నా దృష్టిలో మంచి కార్టూన్. అందులో లోతు, కాలాన్ని తట్టుకుని నిలబడగలిగే సత్తా ఉంటే, అది ఉత్తమమైన కార్టూన్.

**✦ మీకు నచ్చిన కార్టూనిస్టులు?**

వ్యక్తులను బట్టి కార్టూన్లు చూడను. కార్టూన్ చూసాక, నేను వెంటనే నవ్వినా.. లేదా ఆలోచించినా ఆ కార్టూన్ గీసిన కార్టూనిస్టును ఒక క్షణం మనసులో తలచుకుంటాను. 'అబ్బ! ఏం గీసాడు.శభాష్.' అనుకుంటాను. కాబట్టి అలా గీసే అందరు కార్టూనిస్టులూ ఇష్టులే.

**✦ నచ్చిన రచయితలు?**

విశ్వనాథ సత్యనారాయణ, ముళ్లపూడి వెంకటరమణ, మల్లాది, యండమూరి.

**✦ మీ కుటుంబం?**

జన్మస్థలం మహబూబ్ నగర్. మా నాన్నగారు కీ.శే శ్రీమాన్ మధుమోహన్‌గారు ఆనకట్టల నిర్మాణంలో ఇంజనియర్‌గా పనిచేసారు. అమ్మగారు శ్రీమతి విజయలక్ష్మి గారు ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్‌గా పనిచేసి ఇటీవలే రిటైర్ అయ్యారు. ఇంట్లో ఒక చిన్న గ్రంథాలయం ఉండాలన్నది మా అమ్మ కల. అది నెరవేరింది. ఇద్దరు చెల్లెళ్ళు. ఒకరు గణితంలో, మరొకరు కెమిస్ట్రీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసారు. ఇద్దరికీ పెళ్లిళ్ళు అయ్యాయి. ఇద్దరికీ చెరో అబ్బాయి.

**✦ మీ చదువు,వృత్తి?**

చదువు- మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రాజెక్ట్ మేనేజర్.

**✦ మీకు పెళ్లి.. గిళ్లీ ఏమైనా....?**

గిళ్ళి కాలేదు కాని, 2014 ఆగస్ట్‌లో పెళ్ళి అయ్యింది. నా భార్యమణి పేరు సమత. సాఫ్ట్‌వేర్ ఇంజనియర్. ఇద్దరం ఒకటే ఫీల్డ్.

**✦ మీ రచనలకు మీ కుటుంబ సహకారం ఎంతవరకు ఉంటుంది?**

పూర్తి సహకారం ఉంటుంది. తన పెళ్లి కాకముందు, నా రచనలకు నా రెండో చెల్లెలు అపర్ణ ప్రూఫ్ రీడింగ్ చేసి పెట్టేది. నా రచనలన్నింటినీ మా అమ్మ ఒక లిస్ట్ రాసి, పద్ధతి ప్రకారం భద్రపరుస్తూ ఉంటారు. ఇక, జీవిత భాగస్వామి ఇచ్చే సహకారం అత్యంత కీలకమైనది. నేను ఏదైనా సరే సీరియస్‌గా అధ్యయనం చేస్తున్నపుడు గానీ, రాస్తున్నప్పుడు గానీ నా భార్య నన్ను డిస్టర్బ్ చేయదు సరి కదా నా సమయానికి పూర్తి విలువ, సహకారాన్ని అంది

స్తుంది. అలాంటి జీవితభాగస్వామి దొరకడం నా అదృష్టం.

✦ **ఇంకా ఏం రాయబోతున్నారు?**

తెలంగాణ మాండలీకంలో కొన్ని కథలు రాయబోతున్నాను. హాస్యం కనిపించే సీరియస్ కథలు అవి. కొన్ని ఆంగ్ల కవితలు రాస్తున్నాను.

✦ **హాస్యాన్ని నిర్వచించమంటే?**

చించను...చిస్తే, అది ఆ నిర్వచనానికి లోనై ఉంటుంది. అది తప్ప, ఇక మిగతాది హాస్యం కాదేమో అన్న భావన కలిగిస్తుంది. అందుకే, నేను ఆ ధైర్యం చేయను. హాస్యం అనేది వస్తువు కాదు...అది ఒక రసం. హాస్య రసాన్ని నిర్వచిస్తే...హాస్యరసాస్వాదనకు పరిమితులు విధించడమే. ఏది హాస్యమో చెప్పను గానీ, ఏది కాదో చెప్పగలను. నవ్విస్తూ చేసే విమర్శ అనే పేరుతో ద్వేషాన్ని ప్రదర్శించేది హాస్యం కాదు.

✦ **సినీ రంగంలో ప్రయత్నం చేశారా?**

లేదు!

✦ **హాస్యానందం పత్రిక గురించి ఏమైనా చెప్తారా?**

హాస్యానందం పత్రిక విశ్వసనీయతను ఏనాడు కోల్పోలేదు. అదొక్కటి చాలు. ఓసారి పబ్లిక్ పరీక్ష అని ఒక కథ రాసి హాస్యానందంకు పంపి, నేను ఆఫీస్ పనిమీద ఇటలీ వెళ్ళిపోయాను. వరసపెట్టి కొన్ని నెలలపాటు హాస్యానందం రాలేదు. ఏమయ్యిందో తెలీదు. ఫోన్ చేసి అడగాలా... అడిగితే...'అవును! పత్రిక మూతపడింది.' అని సమాధానం వస్తే దాన్ని జీర్ణించుకోవడం కష్టం.

కామెడీ రచనలకు స్థానం ఉండే హాసం పత్రిక ఆపేస్తున్నప్పుడు కె.ఐ.వరప్రసాద్ రెడ్డిగారు ఆ విషయం చెబుతూ రాసిన సందేశం నాకు బాగా గుర్తుంది. "మంచి పత్రికలు కావాలంటారు. కానీ, మంచి పత్రికలు పెడితే, చందా కట్టి చదవరు." అనే ముక్కుసూటి భావాలు అందులో ఉన్నాయి. హాస్యానందం కూడా ఇలాగే ఆపేశారా... ఐతే ఈసారి నా మొదటి కథ, 'వంకాయోపాఖ్యానం' విషయంలో రాసినట్లు..'పబ్లిక్ పరీక్ష' ప్రచురించకపోతే నా స్క్రిప్ట్ నాకు ఇవ్వండి. అని ఉత్తరం రాయలేదు.

ఈసారి నాలో కాస్త పరిపక్వత, హాస్యానందం రాముగారి కమిట్మెంట్ పై నమ్మకమూ రెండూ పెరిగాయి. దాదాపు సంవత్సరం తర్వాత, పత్రిక మళ్ళీ ప్రారంభం అయ్యింది. నా 'పబ్లిక్ పరీక్ష' కథతో సహా.

✦ **హాస్యానందం ఎడిటర్ రాము గారితో అనుబంధం గురించి చెప్తారా?**

నా మొదటి నవల 'ప్రక్షాళన'కు కవర్-డిజైనింగ్ చేసింది రాము గారే. ఐతే, డిజైనర్ రాముడే ఎడిటర్ రాముడని, నాకు అప్పుడు తెలీదు. మేమిద్దరం ఏనాడూ ముఖాముఖి కలుసుకోలేదు. మొత్తం ఉత్తరాలు, ఫోన్లు,



వాట్సప్. అదీ... విషయానికి మించి ఒక్క పదం కూడా అదనంగా మాట్లాడుకోము. నా ప్లాన్ ప్రాకారం నేను రాస్తాను. ఏవైనా ప్రత్యేకమైన విషయాలపై హాస్యానందాన్ని విడుదల చేయాలనుకుంటే ఓ మెసేజ్ పెడతారు. రాస్తాను, నవ్వించడంలో నేనూ ఓ భాగం పంచుకుంటాను. నా జీవితంలో అత్యంత కఠినమైన హోం వర్క్ ఇచ్చింది రాము గారే.

✦ **అదేమిటి?**

'పదబంధం, ప్రహేళికా' పేర్లతో అడ్డు గళ్ళు, నిలువు గళ్ళు నింపండి అంటూ దాదాపు అన్ని భాషల పత్రికల్లో వస్తుంటాయి. దాన్ని ఎందుకు కామెడీ చేయకూడదనే విచిత్రమైన ఆలోచన వచ్చింది. ఒక కామెడీ పజిల్ తయారు చేసి..'దమ్ముంటే ఈ పజిల్లో ఒక్క టైనా నింపండి. కోటి రూపాయలు ఇస్తాను.' అని హాస్యానందంకు పంపాను. అందులో ప్రచురించారు. ఏళ్ళు దొర్లిపోయాయి.

రాముగారు ఓరోజు ఫోన్ చేసి, వచ్చే నెల ఎల్.బి.శ్రీరాం గారి పై ప్రత్యేకసంచిక విడుదల చేస్తున్నాం. అప్పుడెప్పుడో మీరు కామెడీ పజిల్ అని రాసారే... ఆ టైపులో ఎల్.బి.శ్రీరాంగారి సినిమాల పై పజిల్ రాసి పంపగలరా...అని అడిగారు. గుండెల్లో రాయిపడింది. ఒక వ్యక్తి తాలూకు కెరీర్ పై పజిల్ రాయడం కష్టం. నేను రాయను అని చెప్పాలంటే, ఏదో ఒక సాకు చెప్పాలి. అసత్యదోషం. రాయలేను. అని చెప్పాలంటే, ఓటమి. అదీ ఒప్పుకోలేను. పోనీ నిజంగా రాయలేని ఇతర పరిస్థితులు ఏమైనా ఉంటే, నిజాయితీగా 'కుదరదు' అని చెప్పొచ్చు. రాముగారేమీ నొచ్చుకునే మనిషి కారు. అదనపు ప్రశ్నలు వేయకుండా, పరిస్థితులను అర్థం చేసుకోగల సహృదయులు. అలాంటి పరిస్థితులేమీ లేనప్పుడు... రాయను అని చెప్పడం భావ్యం కాదనిపించింది. సరే అన్నాను. ఆఫీస్ నుండి ఇంటికి వెళ్ళాక, ప్యాడ్ పెన్ను పేపర్ పెట్టుకొని కూర్చుకున్నాను. ఇక ఎంత కుస్తీ పడ్డానో, చెప్పలేను. ప్రశ్నలు, సమాధానాలు, ఆ పజిల్లో ఇమడ్చేసరికి, కుక్కుటేశ్వరుడు కూసాడు. మొత్తానికి పజిల్ పూర్తయ్యింది. అలా ఎల్.బి.శ్రీరాంగారికి, రాముగారి ద్వారా ఓ శీర్షికాపుష్పాన్ని సమర్పించాను.

✦ **రచయితగా మీ లక్ష్యం ఏమిటి?**

రచనకు లక్ష్యం ఉంటుంది గానీ, రచయితకు లక్ష్యం ఉండదు. కేవలం మజిలీలు ఉంటాయి. రచయిత ఒక నిరంతర యాత్రీకుడు.

✦ **హాస్యానందం పాఠకులకు ఏం చెప్తారు?**

మాస్కు వేసుకుందాం... శానిటజర్ రాసుకుందాం. అనవసరంగా బయట తిరక్కండి. ఇతరులకు ఒత్తిడి కలిగించకండి. ఆరోగ్యమే సంతోషం. సంతోషమే ఆరోగ్యం. హాస్య పుస్తకాలు చదవండి. చదివించండి. సరదా కార్టూన్లు చూడండి. చూపించండి.

✦ **మీరు అనుకున్నవన్నీ నెరవేరాలను ఆకాంక్షిస్తూ, హాస్యానందం తరపు నుండి ఆల్ ద బెస్ట్.**

ఈ అవకాశం ఇచ్చినందుకు హాస్యానందానికి ధన్యవాదాలు.

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## అలా తిక్క కుదిర్చాడు మరి

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

**మ**ధు కొత్తగా ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగానికి చేరాడు. అయితే అక్కడ మేనేజర్ జీవనకుమార్ గురించి కథలు కథలుగా చెప్పుకోవడం విన్నాడు. ఆయన మహా డాబు మనిషనీ... విపరీతమైన గొప్పలకి పోతాడనీ తెలుసుకున్నాడు.అయితే ఇందులో ఇబ్బంది పెట్టే విషయం ఏవిటంటే, అతను అందరినీ చులకన చేసి అవమానిస్తాడు.

ఓసారి మధు అర్జెంటు పనిమీద అనకాపల్లి వెళ్ళాల్సి వచ్చింది. అప్పుడు అతని స్కూటర్ స్టార్ట్ కాకపోవడంతో మేనేజర్ జీవనకుమార్ బండిని ఓసారి ఇమ్మని అడిగాడు.



దానికి అతను నిప్పు మీద ఉప్పులా చిటపటలాడిపోయాడు. వాట్ నాన్సెన్స్! కామన్ సెన్స్ ఉందా? వెడ్‌నెస్‌డే అని వదిలేస్తున్నాను... లేదంటే సస్పెండ్ చేసేసేవాడ్ని. అది ఇంపోర్టెడ్ బైక్. దాని ధరతో మాంచి కారు కొనేయొచ్చు తెలుసా!? అదీ నా స్థాయి. దాన్ని నీలాంటి వాళ్ళు చూడటమే ఎక్కువ. అలాంటిది, దాన్ని నువ్వు తేరగా నడిపేద్దామనే... బేస్‌లెస్ ఆశలు మంచివి కావు. అయినా కాళ్ళు గాల్లో, కళ్ళు పగటి కలల్లో విహరిస్తే ఇలాంటి చచ్చు ఆలోచనలే వస్తాయి. ముందు నీ స్థాయి తెలుసుకుని మసలుకో! లేదంటే అసలుకే మోసం వస్తుంది. పో! పోయి సెక్యూరిటీ గార్డులూ, అటెండర్‌లూ వాడే కామన్ ఆఫీస్ బండి ఒకటి ఉంటుంది. దాన్ని అడుక్కుని తీసుకుపో చెప్పాడు... కాదు కాదు కసిరేసాడు. ఆ అవమానంతో, మొహం కుళ్ళిన ఆనపకాయలా పెట్టుకుని మధు రగిలిపోయాడు. ఈ విషయం పై ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్ళాలని అనుకున్నాడు. కానీ దాని వలన పెద్ద ప్రయోజనం ఉండదని భావించాడు.

అతని అహాన్ని అప్పడంలా ముక్కలు చేయాలనుకున్నాడు. డబ్బు పోయినా, అతనికి గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

వెంటనే కొంత అప్పుచేసి, లోన్ పెట్టి అలాంటిదే కొత్త ఇంపోర్టెడ్ బైక్ కొనేసాడు. తర్వాత మంచి ఉద్యోగం రావడంతో వేరే ఉద్యోగానికి వెళ్ళిపోయాడు. కానీ జీవనకుమార్ అహం దెబ్బతీసే పనిచేసి పోయాడు.

దాంతో జీవన కుమార్‌కి తలకొట్టేసినట్టయింది. చీకట్లోకి నెట్టేసినట్టయింది.

అప్పటి నుండీ బండి తేవడానికి సిగ్గుపడేవాడు. చిన్న స్థాయి ఉద్యోగుల ముందు తలెత్తుకోలేకపోయేవాడు. ఇక చేసేది లేక అప్పటి నుండి అహం తగ్గించుకుని కారులో వచ్చేవాడు!...

ఇప్పుడు చెప్పు! అతను అంతలా అవమానపడిపోవడానికి, నలిగిపోవడానికి కారణం ఏవిటీ? మధు అలాంటి బండి కొనుక్కుంటే అంత అవమాన పడడు. పైగా ఆఫీసు కూడా మారిపోయాడు. కానీ అతను వెళ్ళిపోయినా అతడికి వచ్చిన అవమానం ఏమై ఉంటుంది. అసలు ఏం జరిగింది? మధు ఏం చేసాడు?! కాస్త దగ్గరగా చెప్పినా నీ జీతం పెంచేస్తాను" అడిగాడు తర్కారావ్.

"సింపులే సార్! అంత డబ్బు పెట్టి కొనుక్కున్నాడు. వెళ్ళిపోయే ముందు అందరితో అతని లాంటి బండి నేనూ కొనగలను... అని చెప్పి వెళ్ళిపోయినట్టయింది కదా! దాంతో డీలా పడిపోయి తన కింద వారి దగ్గర అవమానం ఫీలయ్యింటాడు. అంతేనా సార్!..." అడిగాడు నమ్మకంగా.

"కాదు! తమరి బొంద!! మధు కొనుక్కున్న బండిని, ఆఫీస్ అటెండర్లూ... సెక్యూరిటీ గార్డులూ... ఆఫీసు పనులకు వాడుకునే కామన్ వెహికల్‌గా, ఆ ఆఫీస్ స్టాఫ్ వారికి ప్రెజెంట్ చేసాడు. దాంతో ఆ మేనేజరూ, వారూ ఒకే బండి ఉపయోగించడం జరిగేది. అది చూసిన ఆఫీసు వాళ్ళు జోకులు వేసుకోవడం మొదలుపెట్టారు. దాంతో మేనేజర్ ఆ బండిని ఆఫీసుకి తీసుకురావడం మానేసాడు. అలానే మళ్ళీ గొప్పలకి పోవడం, ఇతరులని కించ పరచటం లాంటివి మానేసి కొంత బుద్ధి తెచ్చుకున్నాడు... అదీ అసలు సంగతి.

నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా!!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

గోతెలుగు.కామ్ మరియు హాస్యానందం

# సంయుక్తంగా నిర్వహించిన కార్టూన్‌పోటీ ఫలితాలు

## అంశం: జుట్టు

### న్యాయ నిర్ణేతల మాట(లు)



**జు**ట్టు అనే సబ్జెక్ట్ మీద కార్టూన్లు గీయాలీ అంటే, మన బుర్రలో వెంటనే తట్టే ఊహలు: తలనీలాలు, విగ్గులూ, డైలూ, బుట్టతల, బట్టతల, గుండూ, గెడ్డం మీసాలు, జడలు, హెయిర్ కట్టింగ్ సెలోన్లూకు సంబంధించే వుంటాయి. వీటి మీద నాటి తలిసెట్టి, బాపూ నుండి నేటి ధీరజ, సునీల వరకు వందల వేల సంఖ్యలో కార్టూన్లు, ప్రింటు, వెబ్బు పత్రికల్లో గీసేశారు.

ఇప్పటి కొరోనా లాక్డౌన్ కారణంగా జుట్లు పెరిగిపోయి సెలోన్లకెళ్ళే అవకాశాలు లేక మగజనం పడ్డ అగచాట్లు అంతా ఇంతా కాదు. కార్టునిస్టులకి జుట్టు మీద అయిడియాలు అల్లడానికి మాంఛి అవకాశం ఇప్పుడు గాక మరెప్పుడు అనుకుని, ఈ అంశం మీద హాస్యానందం రామూ, గోతెలుగు బన్నూ గార్లు, కార్టూన్ పోటీ సంకల్పించారు. ఎక్కువ బహుమతులు ప్రకటించి కార్టూనిస్టులని ప్రోత్సహించడనికి ముందుకు వచ్చారు. రామూ, బన్నూ గార్లని మనసార అభినందిస్తున్నాను.

పోటీకి మూడువందల పైచిలుకు కార్టున్లు రాగా, పత్రికల సంపాదక వర్గం వాటిని వడపోసి, తొంభై రెండు కార్టున్లను ఎంపిక చేసి జ్యూరీ మెంబర్లకి అందించారు. నేనూ, సరసీ ఆ కార్టూన్లను నిశితంగా పరిశీలించి, సమీక్షించి, చర్చించి, ఇరవై మూడింటిని వేరు చేశాము. వాటిల్లో మొదటి, రెండవ, మూడవ బహుమతులకు, ఇరవై కన్సొలేషన్ బహుమతులకు అర్హమైన వాటిని నిర్ణయించి రామూ, బన్నూ గార్లకి సమర్పించాము.

ఇలాంటి సైలెంట్ కార్టూన్ పోటీ ఇంతకు ముందెప్పుడూ నిర్వహించబడలేదు. ఇంతపెద్ద సంఖ్యలో బహుమతులు ఇవ్వడం కూడా ఇదే తొలిసారి.

ఈ పోటీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న కార్టూనిస్ట్ మిత్రులనందరినీ పేరు పేరునా అభినందిస్తున్నాను. విజేతలకి నా శుభాకాంక్షలు, శుభాశీస్సులు.

తెలుగు కార్టూన్ వర్ధిల్లు గాక. **–కార్టునిస్ట్ జయదేవ్.**




**పో**టీకి విశేషంగా వచ్చిన ఎంట్రీలలో నిర్వాహకులు ఇచ్చిన అంశానికి దగ్గరగా ఉన్న వాటిలో మెరుగైన వాటిని ఎంపిక చేయడం జరిగింది. ప్రతివారు వైవిధ్యభరితంగా ఆలోచించడం ఆనందించ దగిన విషయం.

ఎంపిక కానంతమాత్రాన మిగిలిన కార్టూనిస్టులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదు. మరింత మెరుగ్గా కార్టూన్లను వెయ్యడానికి ప్రయత్నించాలి.

'కాప్షన్ లెస్ కార్టూన్లు' అని ప్రకటిస్తే వ్యాఖ్యలతో కొన్ని కార్టూన్లు రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. అలాగే ఇంతకు ముందే వచ్చి, పాపులర్ అయిన కార్టూన్ ఐడియాలానే తిరిగి గీసి పంపడం కూడా!!

పోటీని నిర్వహించి కార్టూనిస్టులను ప్రోత్సహిస్తున్న 'గో తెలుగు డాట్ కామ్' వారిని, విజేతలను, పోటీలో పాల్గొన్న వారిని అభినందిస్తున్నాను. **–సరసి**






**జుట్టు– ఈ** సబ్జెక్ట్ కొంచం కష్టమనిపించింది కానీ 117మంది కార్టూనిస్టులు 200పైగా కార్టూన్లు పంపించారు. మొత్తం 23 బహుమతులు ప్రకటించాం. అయితే మరికొన్ని చక్కటి కార్టూన్లు పరిగణనలోకి తీసుకుని మరో 15 మందికి ప్రత్యేక జ్యూరీ బహుమతులు ప్రకటించాం. పత్రికలో స్థలాభావం వలన ఆ కార్టూన్లు ప్రచురించలేక పోతున్నాం. (గో తెలుగు.కామ్‌లో ఉంటుంది) వారి పేర్లు ఇక్కడ ప్రకటిస్తున్నాం. పాల్గొన్న ప్రతీ కార్టూనిస్ట్‌కి e-certificate పంపించాము. అందరికీ కృతజ్ఞతాభివందనాలు . **–బన్ను, గో తెలుగు.కామ్**

| | |
|---|---|
| ప్రత్యేక జ్యూరీ బహుమతులు పొందిన కార్టూనిస్టులు | ✦ చక్రవర్తి ✦ దొరశ్రీ ✦ జి.యస్.ఆర్. ✦ జన్నా ✦ రాజు ✦ ఎమ్.ఎ.రవూఫ్ ✦ నిరంజన్ ✦ పిస్క ✦ రమ ✦ ఉలి ✦ రంగాచారి ✦ సాయికృష్ణ ✦ శ్రీఅక్కెర ✦ స్వాతికృష్ణ ✦ వరప్రసాద్ |

## మొదటి బహుమతి రూ.5000/-లు పొందిన కార్టూన్




## రెండవ బహుమతి రూ.3000/-లు పొందిన కార్టూన్




## మూడవ బహుమతి రూ.2000/-లు పొందిన కార్టూన్



## విశిష్ట బహుమతి రూ.1000 లు. (ఒక్కొక్కటి) పొందిన కార్టూన్లు











## విశిష్ట బహుమతి రూ.1000 లు. (ఒక్కొక్కటి) పొందిన కార్టూన్లు
















## విశిష్ట బహుమతి రూ.1000 లు. (ఒక్కొక్కటి) పొందిన కార్టూన్లు

















**క్యాప్షన్‌లెస్** కార్టూన్లు ఎప్పుడూ కార్టూనిస్టులకు ఛాలెంజే!

ఐడియాలు రడీ చేసుకున్నాక... క్యాప్షన్ లేకుండా ప్రెజెంట్ చేయడం కత్తి మీద సాములాంటిది. పైగా ఒక సబ్జెక్ట్ మీద అయితే ఇంకా ఎక్కువ 'బ్రెయిన్ వర్క్' చేయాలి. మన కార్టూనిస్టులు తమ సత్తా చాటడానికి ఇదొక మంచి అవకాశం... చాటారు కూడా ఇందులో పాల్గొని!

ఈ పోటీని నిర్వహించిన మా 'గోతెలుగు.డాట్‌కామ్' బన్నుగారికి నా హృదయపూర్వక అభినందనలు. ఈ 'జుట్టు' విజేతలకు, పాల్గొన్న కార్టూనిస్ట్‌లందరికీ శుభాకాంక్షలు. **–రాము.పి, ఎడిటర్, హాస్యానందం**

# చచ్చింది గొర్రె




గంగాధర్ వడ్లమన్నాటి-9908445969


**కారి, సీలింగ్ వైపు కాస్త సీరియస్‌గా చూస్తూ...**
**"ఇక్కడికొచ్చిపడ్డాక, నా గురించి తలుచుకుంటే నాకే జాలేస్తోంది. నా త్రీడీ కలలన్నీ గాడితప్పి బోడిగా మారి చిల్లు పడ్డ నోట్లయ్యాయి. ఎప్పుడూ హాయిగా టీ.వి చూస్తూ ఆ లంకంత కొంపలో అటూ ఇటూ స్వేచ్ఛగా తిరిగేవాడ్ని. పనోడ్నే అయినా ఎప్పుడూ నన్ను వారు అలా చూడలేదు. విద్యాధరరావు అయ్యగారు పెద్ద హాస్యరచయిత, ఆయన సతీమణి చాలా మంచి మనిషి. నన్ను ఎప్పుడూ ఇంటి మనిషిగానే చూసారు. కానీ ఇప్పుడు అంతా తల కిందులైపోయింది. నా బతుకు బుగ్గిపాలయిపోయింది.**

దీనికి కారణం అమ్మగారు, అయ్యగారే. పిల్లల దగ్గరకి గాను ఓ ఆరు నెలలు అమెరికా వెళ్లి వస్తాం అని వెళ్లిపోయేవారు... వెళ్ళిపోక, నన్ను ఇక్కడ పడేసి పోయారు. ఇదే నా జీవితానికి సలుపు మొదలయ్యేలా చేసిన మలుపు.

వివరంగా చెప్పాలంటే రెండు నెలల క్రితం అమెరికా వెళ్లిన వారు నన్ను ఈ ఇంట్లో పనికి కుదిర్చారు. ఈ ఇంటి యజమాని రిటైర్డ్ మేజర్ మకరందం. పేరు సున్నితం కానీ మనిషి మొరటు పిశాచి.

ఎప్పుడూ క్రమశిక్షణా గోంగూర కట్టా అని నా ప్రాణం తీస్తాడు. పొద్దున్నే నన్ను నిద్రలేపి ఆసనాలు వేయమంటాడు. అవి కూడా అతను కొత్తగా కనిపెట్టినవట. ఉదాహరణకు బోర్లా పడుకుని ఈత కొట్టాలట. అది చేప ఈతా సనం అట...అలాగే వెల్లకిలా పడుకుని మూర్ఛ వచ్చినట్టు గిల గిలా కొట్టుకుంటే అది గిల క్కాయ్ ఆసనమట... ఒక వైపు కాలెత్తి, చేయి ఊపుతూ పడుకుంటే అది అర్ధశవాసనమట. ఇలాగే ఏవేవో ఆసనాలు నాతో ఆయాసం వచ్చే వరకూ వేయిస్తుంటాడు... అలాగే కడుపులో






దేవే పనులు కూడా అనేకం చేస్తుంటాడు. అవన్నీ తట్టుకుని నెట్టుకొస్తున్నాను.

ఇంట్లో చాలా నెమ్మదిగా మాట్లాడాలట. దాంతో నేను మాట్లాడ్డమే తగ్గిపోయింది. అతిథులు వస్తే, అయ్యగారొస్తారు కూర్చోండి అని చెప్పి వారికి నిమ్మరసం ఇవ్వాలట. అదే అలవాటయిపోయి ఇంటికి ఎవరొచ్చినా అవే మాటలు అప్రయత్నంగా నా నోటి వెంట వచ్చేసేవి. ఆఖరికి గ్యాసోడొచ్చినా, పాలోడొచ్చినా సరే. ఎక్కువ సేపు టీ.వీ చూడకూడదట. దాంతో టీవీని మర్చిపోయాను. పనిలో ఉన్నప్పుడు ఫోను మాట్లాడకూడదు, కూరల్లో ఉప్పు, కారం ఎక్కువ వేయకూడదు. జుత్తు చిన్నగా క్రాఫ్ చేయించుకోవాలి...లాంటి ఎన్నో రూల్సు. అయినా అన్నీ భరిస్తున్నాను. కారణం కొద్దిరోజులేగా అని." అనుకున్నాడు మనసులో తనకి తానే నచ్చచెప్పుకుంటూ.

అయితే ఆరు నెలలూ గడిచించి, అమెరికా నుండి విద్యాధరరావు నేరుగా మేజర్ మకరందం ఇంటికి వచ్చారు.

వారిని చూడగానే ఉక్కపోస్తున్నపుడు చల్లని గాలి ఒంటికి తగిలినట్టయింది... ప్రాణం లేచొచ్చింది. పలకరింపులూ కుశల ప్రశ్నలూ అవీ అయ్యాక, హరిని పక్కకి పిలిచి–

"హరీ వాడు కొంచెం చాదస్తం మనిషనే కానీ మనసు మంచిదే. అయితే ఇప్పటికి వాడి దగ్గర ఇరవైమంది పని చేసి మానేసారట. నువ్వొక్కడివే వాడి దగ్గర ఇంత కాలం పని చేసావని తెగ మురిసిపోతున్నాడు. అలాగే నీ జీతం రెట్టింపు చేస్తానన్నాడు. నిన్ను వాడి దగ్గరే ఉంచమని నన్ను బ్రతిమాలాడు. నా మాట కాదనవనే నమ్మకంతో సరే ఒప్పిస్తానన్నాను. కనుక నీకు అభ్యంతరం లేకపోతే ఇక్కడ ఉండు. ఏమంటావు!?" అడిగాడాయన.

హరి ఆముదం తాగిన ముఖంతో–

"సరే అయ్యగారూ! మీరేం చేసినా నా మంచికే, మీ మాట జవదాటొద్దని మా అమ్మ మాట తీసుకుంది." అన్నాడు అయిష్టంగా.

విద్యాధరరావు వెళ్ళిన కొద్దిసేపటి తర్వాత సోఫాలో కూలబడి–

"ఇదేంటి ఇలా అయింది. ఆ కథలో హీరో అన్ని కష్టాలూ పడ్డాక చివరికి మళ్ళీ తన విలాసవంతమైన జీవితం తనకి వచ్చేసిందిగా. మరి నా బతుకేంటిలా గతుకులుపడ్డ రోడ్డయింది. అంతేలే... కథ వేరు జీవితం వేరు. అయినా అయ్యగారు రాసిన జీవితమే ఒక జాంకాయ్ అనే కథలో చెప్పినట్టు, ఏ జాంకాయ్ అదృష్టం ఆ జాంకాయ్‌ది. ఓ జాంకాయ్ చక్కగా చెట్టుకు ముగ్గవచ్చు...రెండోదానికి రాళ్ళ దెబ్బలు తగలవచ్చు... మరో దానికి కోసి కారం పెట్టొచ్చు... ఇంకోదాన్ని చిలకలు పీక్కు తినొచ్చు... ఒకటి పచ్చిగా ఉండగానే గాలి వానకి రాలిపోయి, తర్వాత పాలిపోయి, మట్టి పాలయిపోవచ్చు. కనుక జీవితం కూడా అంతే! ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటుందో చెప్పలేం. అయినా అయ్యగారనేవారుగా, అంతా మనలోనే ఉంది. ఏదైనా కష్టం అనుకుంటే కష్టం, సుఖం అనుకుంటే సుఖం అని. ఈ మకరందంగాడి నసా పక్కన పెడితే ఇక్కడా బానే ఉందిలే" అనుకున్నాడు తనకి తానే సర్దిచెప్పుకుంటూ.

కారు నడుపుతున్న విద్యాధరరావుని ఉండబట్టలేక వాళ్ళావిడ–

"ఏంటండీ మీరు! ఏదేదో చెప్పి ఆ హరిగాడిని అక్కడే వదిలేసారు. పాపం! మనతోనే




తీసుకు వచ్చేస్తే బావుండేదేమోనండీ. వాడు గడుగ్గాయే. కానీ వాడుంటేనే నాకు ఊసు పోతుంది ఇంట్లో. నాతో కలసి కాపురంలో నిప్పులు అనే డైలీ సీరియల్ చూసేవాడు. నేను ఏ పెళ్ళికో పేరంటానికో వెళ్ళి ఏదైనా భాగం మిస్సయితే, వాడే నటించి మరీ ఆ ఎపిసోడ్ మొత్తం చెప్పేవాడు. ఓసారి అలానే అత్తగారు కోడలిని ఎలా హింసించిందో చెబుతూ, చెబుతూ ఆ పాత్రలో లీనమైపోయి, నా జుత్తు పీకేసి, నెత్తిమీద మొట్టేసి, నన్ను బయటికి గెంటి తలుపేసాడు. అప్పటినుండీ వాడిని ఎపిసోడ్‌ని ఫోనులో రికార్డ్ చేసి వినిపించమని చెప్పాను. పొరపాట్న ఏ మర్డరో మానభంగమో ఉంటే ఇంకామైనా ఉందా?..." చెప్పిందామె.

"ఇక ఆపు. నాకూ వాడంటే అభిమానమే. నేనూ మొదట వాడ్ని తీసుకొచ్చేద్దామనే అనుకున్నాను. కానీ మనింట్లో ఉన్నప్పుడు వాడు విచ్చలవిడిగా తయారయ్యాడు. దొంగచాటుగా సిగరెట్లు కాల్చడం... వచ్చిన అతిధులతో మర్యాదా, మట్టిగడ్డా లేకుండా వీడే ఓనరులా మాట్లాడ్డం. కాయగూరలూ, సరుకుల్లో ఎక్కువ మొత్తంలో కమీషన్లు తీసుకోవడం. పైగా పక్కింటి పని పిల్ల రంగితో సరసాలు ఆడుతున్నాడని ఆ ఇంటి ఓనరు నాతో చెప్పింది."

"అవునండీ! అలాంటి పనులు చేస్తే ఎవరికైనా కోపం వస్తుంది మరి!" అందామె.

"ఊహూ! అసలు విషయం అది కాదు. ఆవిడ వీడి వంక ఎన్నిసార్లు చూసినా పట్టించుకోలేదట. అయినా సర్లే అని సరిపెట్టుకుందట. కానీ ఆవిడని కాదని వాళ్ల పని మనిషిని చూడటం ఆవిడకి కోపం తెప్పించిందట. నేను మీ పనివాడికి కూడా అంత పనికి మాలిన దానిలా కనబడుతున్నానా అంటూ గొడవేసుకుంది. ఇలా అన్నిటినీ ఓర్చుకున్నాను. ఆఖరికి దొంగతనంగా నా మందు తాగేస్తున్నాడు. మొన్నో సారి నిద్రపట్టక అర్ధరాత్రి లేచాను. రెండు పెగ్గులు తాగుదామని కబోర్డు తీసి చూస్తే మందు లేదు. వాడ్ని పిలిచి అడిగితే సమాధానం లేదు. పోనీ తెచ్చుకుందామని బయటికెళితే బారు లేదు. తిరిగొచ్చాక నిద్ర లేదు. మొత్తానికి నాకా రోజు మనశ్శాంతి లేదు. అందుకే ఇప్పుడు వాడిపై నాకు జాలి లేదు. అప్పుడే వాడ్ని పని లోంచి తీసేద్దామనుకున్నాను. కానీ వాళ్లమ్మ ఫోను చేసి, మీరు పనిలోంచి తీసేస్తే మా ఊరు వచ్చి ఇంకా దిగజారిపోతాడు. ఎలాగో మీరే వాడ్ని దారిలో పెట్టండయ్యా మీకు పుణ్యం ఉంటుందీ అని బ్రతిమాలింది. సరే ఎలా అని ఆలోచిస్తుండగా, మకరందం పనివాడు కావాలనడం, మనం పిల్లల దగ్గరకి అమెరికా వెళ్ళాల్సి రావడంతో అన్నీ ఆలోచించి. వాడి బాగు కోరి. అక్కడ పనిలో కుదిర్చాను. తర్వాత వాడి తిక్క కుదిర్చాను" చెప్పాడాయన.





# దెయ్యాల కొంప

## కోలపల్లి ఈశ్వర్

**"నాకేం పనీపాటా లేదనుకుంటున్నారా? అలాంటి దగుల్బాజీ పనులు నేనెందుకు చేస్తాను?... అలాంటాలోచనలు కూడా రావు నాకు... మా ఇంటా వంటా లేదు! నాకేం అవసరం?" పాపారావు ఎదురు ప్రశ్న వేసాడు.**

**"సూర్యుడు తూర్పున ఉదయించునది అన్నది ఎంత నిజమో... ఆ ఇంట్లో దెయ్యాలుఉన్నాయన్నది కూడా అంతే నిజం...." అన్నాడు తనే మళ్లీ గొంతుని భయంకరంగా మార్చి - గట్టిగా అరిచినట్లుగా!**

**"అలాగా! నాకు ఇన్ఫర్మేషన్ అంతా ఇచ్చినందుకు చాలా థాంక్స్ అండీ.... ఊపిరుంటే ఉప్పు అమ్ముకైనా బతకొచ్చు. బ్రతికుంటే బలుసాకు అమ్ముకునైనా బ్రతకొచ్చు. ఆ ఇంట్లో ఉంటే సచ్చిపోతాను. నేను వెంటనే ఆ ఇల్లు ఖాళీ చేసేస్తాను." రాజేంద్ర కంఠంలో టన్నులకొద్దీ కృతజ్ఞతని కురిపిస్తూ అన్నాడు.**

అంతలోనే సడన్‌గా ఏదో గుర్తుకొచ్చిన వాడికిమల్లే తల విదిలించి– "మరి ఆరోజు వరండా మీద పుర్రె ప్రత్యక్షమైనప్పుడు ఆయన మీ మీద పోలీస్ కంప్లయింట్ ఇచ్చాడెందు కని?" అన్నాడు అమాయకంగా చూస్తూ.

"మిమ్మల్ని నమ్మించటానికి అలా చేసి ఉంటాడు... తన ఇంట్లో దెయ్యాలున్నాయన్న సంగతి ఆయనకు బాగా తెలుసు. కానీ, ఆ సంగతి మీక్కూడా తెలిస్తే. మీరు భయపడి ఇల్లు ఖాళీ చేసేస్తారు కదా! అందుకని మిమ్మల్ని నమ్మించటానికి –ఉత్తుత్తి పోలీస్ రిపోర్టు ఇచ్చా డన్నమాట. నేరం రుజువు కాక పోలీసులు మమ్మల్ని వదిలేసారు" అన్నాడు పాపారావ్ తెలివిగా...బింకంగా.

"అవునవును. అంతే అయ్యుంటుంది. గంగిరెద్దులా తల ఆడిస్తూ అన్నాడు రాజేంద్ర.

"ఏది ఏమైనప్పటికీ మీకు చాలా థాంక్స్ పాపారావ్‌గారూ! నిజం చెప్పి నా కళ్లు తెరిపిం చారు. వస్తానండీ...వస్తాను ఫ్రెండ్స్!" అంటూ అక్కడున్న మిగతావారిక్కూడా - రాజేంద్ర కరచాలనం చేసి, చేతులు జోడించి నిల బడ్డాడు.

"మంచిది. వెళ్లిరండి. నాకు తెలిసిన ఇన్ఫ ర్మేషన్ ఇవ్వడం నా ధర్మం. " అన్నాడు పాపా రావ్ పెదరాయుడి సినిమాలో రజనీకాంత్‌లా ఫోజు పెట్టి.

అతను వెళ్ళిపోయాక "గ్రాండ్ సక్సెస్‌రా! ఈ శుభ సందర్భంలో నువ్ మా అందరికీ గ్రాండ్ పార్టీ ఇవ్వాలి... అరేయ్ ఈ శుభవేళ అందరూ సాంగూ, స్టెప్పులూ వేసుకోండి..." స్టెప్పులు వేయటం ప్రారంభించాడు నరహరి.

"సై... వెయ్యండి... స్టెప్పులు... నా సామి రంగా..." అంటూ పాపారావూ, మిగతా మిత్రబృందం ఎగరవేసారు.

✦✦✦

ఇదేంటి ఇలా జరిగింది? వాడిని దులిపి పారెయ్యాలనుకుని వెళ్లి ఇలా భయపడిపోయా డేంటి తను? తనకేమైంది? తను ఏం చేస్తు న్నాడు? ఎటువైపు వెళుతున్నాడు?

**జరిగిన కథ:** శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకుండటానికి ఎవరొచ్చినా ఆ ఇంట్లో దెయ్యాలున్నా యని, భయపెట్టి వెనక్కి వెళ్ళిపోయేట్లు చేస్తుంటాడు శ్రీనివాసరావు మేనల్లుడు పాపారావు. రాజేంద్ర కలంస్నేహితురాలు పల్లవి తండ్రి శ్రీనివాసరావు. ఉద్యోగం వచ్చి శ్రీనివాసరావు ఇంట్లో అద్దెకి దిగుతాడు రాజేంద్ర. భానుప్రకాష్‌తో శ్రీనివాసరావు ఇంట్లో దెయ్యాలున్నాయని ఆ ఇంట్లో అద్దెకి దిగొద్దని చెప్తాడు రాజేంద్ర. ఆ విషయం శ్రీనివాసరావుకి తెలిసి కోపంగా రగిలిపోతూ రాజేంద్రని నిలదీస్తాడు. ఆ పరిస్థితి నుంచి సమయస్ఫూర్తితో బయటపడతాడు రాజేంద్ర. ఆ ఇంట్లో దెయ్యాలున్నాయని భయపెడుతున్న అప్పారావు పని పట్టేందుకు అప్పారావు దగ్గరకు వెళతాడు రాజేంద్ర. **అప్పుడు...**

రాజేంద్ర పరిపరివిధాలా ఆలోచిస్తూ రోడ్డు మీద పరధ్యానంగా నడవసాగాడు. అతని మనసు మనసులో లేదు.

అలా నడుస్తుండగా ముల్లుని ముల్లుతోనే తియ్యాలి! అనే సామెత సడన్‌గా అతని మనసులో మెదిలింది.

అవునవును. ఎలాగూ తాను ఆ పాపారావ్ దగ్గర పిరికి పలుకులు పలికి వచ్చాడు కాబట్టి ఇంక అదే ట్రాక్‌లో ప్రొసీడై వాడిని ముప్పు తిప్పలు పెట్టి, వాడి పీడని వదిలించుకోవాలి.

ముందు వాడి పీడ వదిలిపోతే, 'టులెట్' బోర్డ్‌ని శాశ్వతంగా తొలగించటం ఎలా అనే దాన్ని గురించి ఆ తర్వాత ఆలోచించుకోవచ్చు. ముందు పీడ సంగతి చూడాలి.

అలా ఆలోచిస్తూ మరింత హుషారు మనసుకు రాగా, మరికాస్త దూరం వెళ్ళేసరికి అతని మనసులో ఓ అమోఘమైన, అద్భుత మైన, అసాధారణమైన (రాజేంద్ర దృష్టిలోనే) ఐడియా తనకు వచ్చినందుకు తన బుర్రను తానే అభినందించుకోకుండా ఉండలేక పోయాడు రాజేంద్ర.

ముసిముసిగా నవ్వుకుంటూ, తన భుజాన్ని తానే తట్టుకుంటూ ముందుకు సాగిపోయాడు.

✦✦✦

"ఎట్టెట్టా?" అంది పల్లవి విస్మయంగా.

"అబ్బ! విస్మయంలో మీరెంత అందంగా ఉన్నారండీ!" అన్నాడు రాజేంద్ర.

అక్కడే వున్న శ్రీనివాసరావు దాన్ని పొగిడే రోగం తాలూకు ప్రకోపంగా భావించేసి, "నీ పొగడ్తలకి ఏంలే గాని, నీ ప్లాన్ ఏంటో సరిగ్గా, అర్థమయ్యేలా చెప్పు?" అన్నా బుర్ర గీరు కుంటూ.

"అవునంకుల్ వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యా లన్నారు పెద్దలు – కానీ, ఆ పాపారావ్ వజ్రం కాదు కాబట్టి నేను ఆ సామెతను మార్చి ముల్లు ని వజ్రంతోనే తియ్యాలి... అంటే వజ్రం అంటే నేనని అన్నమాట."

"అన్నమాట ఏంటి బాబూ! ఉన్న మాటే!"

శ్రీనివాసరావు ఆ మాట అనటంతో మరింత రెచ్చిపోయాడు రాజేంద్ర.

"అందుకనే నేను బాగా ఆలోచించి ఈ ఐడియా కనిపెట్టాను." అని ప్రారంభించి...

తానేం చేయబోతున్నాడో ఆ తండ్రీ కూతు ళ్ళకు విశదీకరించాడు రాజేంద్ర.

"సూపర్ ఐడియా! వండ్రపుల్!" అంది పల్లవి అతనికేసి మెరుస్తున్న కళ్ళతో చూస్తూ.

"నిజంగానే అంటున్నారా? లేక నా పొగిడే రోగం మీక్కూడా ఒంటబట్టిందా?" చమత్కరిం చాడు రాజేంద్ర.

పల్లవి ఫక్కున నవ్వింది.

"లేదు రాజేంద్రగారూ! నిజంగానే అంటున్నాను."


"అవును బాబూ! నిజంగానే నీ ఐడియా సూపర్‌గా వుంది. అమ్మాయి చెప్పింది కరెక్ట్." శ్రీనివాసరావు కూడా కూతురికి వంత పాడి, ఆ మీదట ఆమెకేసి మురిపెంగా చూసాడు.

"రోజూ పల్లవిగారు ఇచ్చే సూపర్ డస్ట్ టీ తాగుతున్నాను కదా!... అందుకే ఇలాంటి సూపర్ ఐడియాలు వచ్చేస్తున్నాయ్! అయితే ప్రొసీడ్ అయిపోమంటారా? వజ్రంలాగా దూసుకుపొమ్మంటారా?"అన్నాడు రాజేంద్ర మరో చమత్కార బాణాన్ని సంధించి!

పల్లవి మళ్ళీ ఫకాల్న నవ్వింది.

"తప్పకుండా ప్రొసీడైపో బాబూ! ఆ భ్రష్టుడి ఆట కట్టించడానికి దీన్ని మించిన ఉపాయమే లేదస్సలు... ఎక్కడివాడివో మమ్మల్ని ఆదు కొమ్మని ఆ దేవుడే పంపాడు." అన్నాడు శ్రీని వాసరావు చేతులు పైకెత్తి దణ్ణం పెడుతూ.

"ఓకే అంకుల్!" రాజేంద్ర నవ్వుతూ అన్నాడు.



"రేపేనండీ ఆ పాపారావ్ రూమ్‌కి వెళ్ళబోతున్నాను." అన్నాడు రాజేంద్ర.

✦✦✦

అనుకోకుండా మళ్ళీ ఊడిపడిన రాజేంద్రని చూసి ఆశ్చర్యపోయాడు పాపారావ్.

ఆ సమయంలో వాళ్ళ రూమ్‌లో అతనూ, నరహరీ మాత్రమే ఉన్నారు.

"మీరా? ఏంటి మళ్ళీ వచ్చారు? రండి!"

"ఆ ఇంట్లో ఉండడం ఇంక నావల్లకాదు పాపారావ్‌గారూ! రాత్రి ఏమయ్యిందో తెలుసా? ఆ ఇంట్లో ఉన్నా మిగతా నాలుగు పోర్షన్‌లలోనూ రక్తపు వర్షం కురిసింది. అటు రూఫ్‌కి గానీ, ఇటు గోడలకి గానీ ఒక్క బొట్టు రక్తం కూడా అంటుకోలేదు. కానీ ప్రతి గది లోనూ నేలంతా రక్తమే! ఒక్క క్యూబిక్ సెంటి మీటర్ కూడా ఖాళీ లేకుండా ప్రతి గదీ రక్తంతో అలికినట్టుగా అయిపోయింది. ఓ అర్ధరాత్రి పూట యూరినల్స్‌కి వెళ్లాల్సి వచ్చి, నేను లేచి చూస్తే ఇదీ పరిస్థితి. నేను గాబరా పడి, కేకలు వెయ్యడంతో వాళ్ళూ లేచి కూర్చున్నారు... మిగతా పోర్షన్‌లు అనుకున్నాం గానీ వాళ్ళ పోర్షన్‌లోనూ అదే పరిస్థితి. తాళాలు వేసున్న ఖాళీ పోర్షన్ల తలుపులు తెరిచి చూస్తే, అక్కడా అదే పరిస్థితి. తెల్లవార్లూ మేమంతా మెలకువ గానే ఉండిపోయాం. ఇంత జరిగాక కూడా ఇంకా వాళ్లింట్లో దెయ్యాలు లేవనే అంటు న్నాడాయన. ఇది కూడా మీ పనే అని బుకా యిస్తున్నాడాయన! అది ఎలా సంభవం? మీరే చెప్పండి? ప్రతి గదినీ రక్తంతో అలకడం – మీ ఒక్కరివల్లా సాధ్యమయ్యే పనేనా? అదీగాక తాళాలు వేసి వున్న పోర్షన్‌లోకి మీరు ఎలా వెళ్లగలరు? అందుకే నాకు తారెత్తిపోయి ఇలా పరుగెత్తుకుంటూ వచ్చాను... ఉద్యోగం కూడా మానేసి ఊరెళ్ళిపోదామా అన్నంత భయం కలుగుతోంది పాపారావ్‌గారూ." ఏకబిగిన చెప్పేసి, రొప్పటం ప్రారంభించాడు రాజేంద్ర.




ఇదంతా వింటుంటే పాపారావ్‌కి మతి పోయినట్టే అనిపించింది.

ఒక దశలో అయితే భయంతో రోమాలు నిక్కబొడుచుకున్నాయ్ కూడా!

"ఏంటి రాజేంద్రగారూ! మీరు చెబుతోంది నిజమా? వాటే వండర్...." అన్నాడు కళ్ళని పత్తికాయల్లా విప్పారుస్తూ.


"నిజమా అంటారేంటండీ బాబూ!... ఆ దృశ్యాన్ని ఊహించుకుంటుంటే ఇప్పటికీ్కూడా కాళ్ళూ చేతులూ గజగజా వణికిపోయాయ్ నాకు... భయంతో ముచ్చెమటలు పోస్తున్నాయ్ నాకు..." అన్నాడు రాజేంద్ర.

అతని ముఖంలోని ప్రతి అణువులోనూ భయం తాండవిస్తోంది.

"ఛ!!..నేను నమ్మలేకపోతున్నాను. అంత రక్త వర్షం ఎలా సాధ్యం?" పాపారావ్ అనుమా నంగా అన్నాడు.

"అవును. నేనూ నమ్మలేకపోతున్నాను... ఇదేమన్నా హార్రర్ సినిమానా?..." అన్నాడు. నరహరి.






"ఇందులో నమ్మకపోవడానికి ఏముందీ? ఇదివరకు రాళ్లవర్షం కురవలా? పుర్రెలూ గట్రా ప్రత్యక్షం కాలా? అలాగే ఇదీనూ....అయినా, నేను పొరపాటు చేసాను పాపారావ్‌గారూ–ఆ దృశ్యాలన్నిటినీ నా సెల్‌ఫోన్‌లో తీసి ఉంటే బాగుండేది....రికార్డ్‌గా పెట్టుకోవచ్చు. రేపు పోలీస్ రిపోర్ట్ ఇచ్చినా ఆధారాలు ఉండేవి....ప్ఫ్!" అన్నాడు రాజేంద్ర. రెండు చేతుల్నీ కలిపి తొడమీద దభీమని గుద్దుకుంటూ.

ఇంకా విస్మయంగా చూస్తున్న పాపారావ్ వంక–అంతే విస్మయంగా చూస్తూ– "గతం లోని రాళ్లవర్షం ఎంత నిజమో ఇప్పటి రుధిం వర్షం అంతే నిజం!" అన్నాడు రాజేంద్ర.

"గాడిదగుడ్డు నిజం... ఆ రాళ్ళవర్షాలూ, వరండామీద పుర్రె ప్రత్యక్షం కావడాలూ.... ఇవన్నీ నేను చేసిన పనులే! ఆ గుడ్లగూబగాడి మీద కసితో, పగతో రలిగిపోతూ చేస్తున్నాను. అయినా... ఈ రక్తపువర్షం, సంగతి ఏంటి? ఇదేదో గమ్మత్తుగా ఉందే? నేను గాక మరొకడు ఎవడు?" అన్నాడు పాపారావ్ విస్మయావస్థలో అసలు నిజం బయటికి కక్కేస్తూ.

'వీడి మొహం...వీడేం చేస్తాడు నన్ను!... భయంతో వణికి చచ్చే ఎదవగాడు...' అని అనుకున్నాడు పాపారావ్ తేలికగా, నిర్లక్ష్యంగా.

'దొరికిపోయావ్‌రా పాపారావ్‌గా!...' అను కున్నాడు రాజేంద్ర మనసులో సంబరంగా.

ఐడియా–సినిమాటిక్ ఐడియానే! అయి తేనేం, సూపర్ సక్సెస్! లోలోన చంకలు గుద్దు కుంటూ– "ఏంటి? ఏంటి పాపారావ్‌గారూ! ఏవిఁటి మీరంటున్నది? ఇంతకుముందు జరిగి నవన్నీ మీరు చేసిన పనులా?!... ఆశ్చర్యంగా ఉందే!... మీరేంటి? ఎందుకిలా? ఆ దెయ్యాలు మీరా? ఐమీన్... మీ పనా?" అన్నాడు పైకి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ... లోలోపలి భావాలు బయటపడకుండా!


పొరపాటున తాను నోరు జారేసాడన్న సంగతి అప్పటిగ్గాని తెలిసిరాలేదు పాపారావ్‌కి.


"అబ్బే! ఆహాఁ...అహ్హహ్హా..." అన్నాడు తడ బడిపోతూ.

"ఫర్వాలేదులే పాపారావ్‌గారూ!... ఈ రహస్యం ఎక్కడికీ పోదు... బయటికి అస్సలు పొక్కదు. నా చెవిలో పడిందంటే–అది బావిలో వేసిన గులకరాయిలాగే పడి ఉంటుంది. నిజం చెప్పేసెయ్యండి! ఇంతకుముందు జరిగినవన్నీ మీరు చేసిన పనులే అయినప్పటికీ రాత్రి జరి గింది మాత్రం నిస్సందేహంగా దెయ్యాల పనే! నేనింక ఆ ఇంట్లో ఎలాగూ ఉండబోవట్లేదు." అన్నాడు రాజేంద్ర తేలిగ్గా నవ్వేస్తూ.

ఎలాగూ బయట పడిపోయాను కదా ఈ కోన్‌కిస్కా గొట్టంగాడు నన్నేం చేస్తాడు–అని...

"అవును రాజేంద్రగారూ! ఇంతకుముందు జరిగినవన్నీ నేను చేసిన పనులే! మా మామా జీని భయపెట్టడానికి అలా చేసాను." అన్నాడు పాపారావు. **(సశేషం)**













Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




నువ్విలా ఎదురుగా కూర్చుంటే
నాకు ఏకాగ్రత ఎలా
కుదుర్తుంది...?!!
మీరు అతిజాగ్రత్తలు తీసుకోవడం వల్ల
ఇమ్యూనిటీ ఓవర్ అయింది.. ఫర్లేదు
ఈ మందులు వాడండి.. తగ్గిపోద్ది..!!
ఒకామె తన భర్తకోసం వొచ్చి బయట
నుంచుందని అనౌన్స్ చేశా.. అంతే అందరూ
వెనక దార్లోంచి పారిపోయారు!!
భార్యాబాధితుల
సమావేశం
బ్రహ్మచారిగా ఉన్నప్పటివే తీసుకుంటాం..
పెళ్ళితర్వాత ధర్మపత్నికి చెప్పే అబద్ధాల్ని
అసలు పరిగణనలోకి తీసుకోము!!
చిత్రగుప్తుడు
పాపాల చిట్టా శాఖ
చాలా చోట్ల చదువుతుంటా నే పదం..
భావ ప్రకటనా స్వేచ్ఛ అంటే ఏంటి కాంతం!!
SPORTS






With Jaquar Taps

Best Cartoon of the Month




**Sambamurthy Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548